# సినాదం

నిఖార్సైన జర్నలిజం

సంపుటి : 22 సంచిక : 303 పేజీలు : 12, వెల రూ. 5రూ/ ఆదివారం 08 - 02 - 2026


Published by vijayawada : Circulated in Anantapuram, Satya Sai, , Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool





## క్వాంటమ్ విప్లవానికి
# మనదే నాయకత్వం

- ఇది చారిత్రక ఘట్టం: సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



అమరావతి : "ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక - మిగతా 2 లో

# కదిలిపోయిన పవన్ కల్యాణ్

- సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు
- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర



అమరావతి : "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. - మిగతా 2 లో

## మలేషియా రాజధానిలో
# ప్రధాని మోదీకి ఘనస్వాగతం

- స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చిన ప్రధాని అన్వర్
- రెండ్రోజుల పర్యటన నిమిత్తం మలేషియాకు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం
- రక్షణ, భద్రత, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యం
- ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి



ఢిల్లీ : భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు మలేషియాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలు చేతబూనిన చిన్నారులు ప్రధాని మోదీకి అభివాదం చేశారు. అనంతరం, ఎయిర్ పోర్టు నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం ఒకే కారులో కౌలాలంపూర్ లోని ఓ కమ్యూనిటీ ప్రోగ్రామ్ కు కలిసి వెళ్లారు. భారత్-మలేషియా మధ్య 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత పటిష్టం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం.ఈ పర్యటన నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ, భద్రత, ఆర్థిక, ఆవిష్కరణల రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. "భారత్, మలేషియా మధ్య చారిత్రక సంబంధాలు ఇటీవలి కాలంలో గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో చర్చల కోసం ఎదురుచూస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 2024లో ఇరు దేశాల సంబంధాలు 'సమగ్ర వ్యూహాత్మక - మిగతా 2 లో

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు.వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

- కారణం వెల్లడించిన ఫైర్ డీజీ విక్రమ్ సింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్‌లోని సీజ్డ్ ప్రాపర్టీస్ గదిలో అగ్ని ప్రమాదం
- 1980ల నాటి భవనమని వెల్లడించిన ఫైర్ డీజీ విక్రమ్ సింగ్
- చివరి గదిలో స్విచ్ బోర్డు వద్ద షార్ట్ సర్క్యూట్ అయినట్లు వెల్లడి







## ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు

- నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం
- ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగులను నాశనం చేసే ప్రయత్నంగా కనిపిస్తోందన్న కేటీఆర్
- షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్న అధికారులు

## టన్నుల కొద్దీ చెత్త, జంతు వ్యర్థాలతో
# మురికికూపంలా మేడారం



- మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు
- సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా
- శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు
- జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన
- వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన

హైదరాబాద్ : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది.మేడారంతో - మిగతా 2 లో

## కేసీఆర్ మనోడు కాదు
# పరాయి వాడు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?
- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి
- ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారు
- కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు
- కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి



హైదరాబాద్ : ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు.లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు - మిగతా 2 లో

నినాదం
నిఖార్సైన జర్నలిజం





# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

**దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు.**

ఎడిటోరియల్

మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించుకోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీసే ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషిగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే.. కాంగ్రెస్‌ను గెలిపించండి!

## పురపోరులో.. రాజకీయ వ్యభిచారం..!




**జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నినాదం)**

జగిత్యాల, రాయికల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఫిరాయింపు ఎమ్మెల్యేల పుణ్యమా అని రాజకీయాల పూర్తిగా భ్రష్టు పట్టిపోయాయి. గత 15 ఏళ్లుగా టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు అర్జెంటుగా కాంగ్రెస్ కండువా కప్పుకొని పురపోరులో ఓట్లు అడుగుతున్నారు . నియోజకవర్గ ఎమ్మెల్యే కూడ నేను పక్కా టిఆర్ఎస్ ఎమ్మెల్యేని కానీ కాంగ్రెస్ ను గెలిపించండి అంటూ ప్రచారం చేయడం పట్ల మేధావులు రాజకీయ విశ్లేషకులు ఈ తరహా రాజకీయాలను అసహ్యించుకుంటున్నారు. కేవలం డబ్బు మాయలో పడ్డ ఓ శాసనసభ్యులు ఇంతటి రాజకీయ వ్యభిచారానికి ఒడిగట్టడం పట్ల తీవ్ర విమర్శలు వెల్ళివెత్తుతున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంతో అంటగాగిన ఎమ్మెల్యే కాంట్రాక్టు పనుల పేరుతో అడ్డగోలు డబ్బులు కూడా పెట్టి ఈ మున్సిపల్ ఎన్నికల్లో వెదజల్లి గెలుపొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నైతికతను పూర్తిగా కోల్పోయి ఎవరు గెలుపు వైపు ఉంటే వారి మెడలో కండువా వేసి గెలిపించండి అంటూ రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు వినపడుతున్నాయి. జగిత్యాల రాయికల్ మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు చాలామంది ఎవరు ఏ పార్టీ వారు తెలుసుకోలేని దుస్థితి నెలకొంది. టీఆర్ఎస్ ఎమ్మెల్యే మెడలో ఏ కండువా లేకుండానే టిఆర్ఎస్ ఎమ్మెల్యేని అని చెప్పుతూ చట్టానికి దొరకకుండా ప్రజలను మోసం చేస్తూ ఎన్నికల ప్రచారం చేయడం పట్ల తీవ్రమైన విమర్శలు వెల్లిపోతున్నాయి. నేను టిఆర్ఎస్ ఎమ్మెల్యే నే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అంటూ వింత ప్రచారం చేయడం పట్ల మున్సిపల్ ఓటర్లు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇంతటి దిగజారుడు రాజకీయాలను మేము ఎప్పుడూ చూడలేదు అంటూ వాపోతున్నారు. మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడి చేతి గుర్తును ఎత్తుకెళ్లారని అందుకే ఇండిపెండెంట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేసుకుంటున్నారు . 40 ఏళ్లు పార్టీని పట్టుకొని ఉన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన అన్యాయం చేసిందని ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉంచుకున్న దాని మోజులో పడి కట్టుకున్న దాన్ని ఆగం చేసిందని వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. రాజకీయ పార్టీలను అస్థిరతపరిచే దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారు అంటూ విమర్శలు చేస్తున్నారు ఫిరాయింపు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ పార్టీకి ఏం లాభం జరిగిందో తెలియదు కానీ క్షేత్ర స్థాయిలో తన పతనాన్ని తానే రచించుకున్నదని విమర్శలు ఊపందుకున్నాయి . జగిత్యాల నియోజకవర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయి అలాంటి లీడర్ కు సమాచార ఇవ్వకుండా బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలోకి ఆహ్వానించడం పట్ల ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోయారు. దీంతో గత సంవత్సరం నుంచి తీవ్రమైన రాజకీయ పోరాటం నడుస్తుంది. ప్రస్తుతం రాయికల్ జగిత్యాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఓటర్ల సానుభూతి పొందడంలో సక్సెస్ అయ్యారనే చర్చ నడుస్తుంది.. కిరాయింపు ఎమ్మెల్యే సారధ్యంలో డబ్బులు వెదజల్లి గెలుపొందే పథకాలు రచిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఎవరిచ్చిన తీసుకొని ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండిపెండెంట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. జగిత్యాల నియోజకవర్గం లో జరుగుతున్న ఈ వింత ప్రచారాన్ని సోషల్ మీడియా డిటిజన్లు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు–2026

# వెంటనే అమలు జరపాలి

## సుప్రీం కోర్టు విధించిన స్టే ను వెంటనే ఎత్తివేయాలి: పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక




భారతదేశంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో కుల వివక్ష, అవమానం, బహిష్కరణలకు వ్యతిరేకంగా విద్యార్థులు సాగించిన దీర్ఘకాలిక పోరాటాల ఫలితంగానే యూజీసీ (ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహం) నిబంధనలు–2026 రూపుదిద్దుకున్నాయి. గత రెండు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో చోటుచేసుకున్న వివక్ష ఘటనలు, విద్యార్థుల ఆత్మహత్యలు, నిరంతర నిరసనలు, ఫ్యాక్ట్–ఫైండింగ్ కమిటీల నివేదికలు——ఈ అన్నిటి నేపథ్యంలోనే 2012లో వివక్ష నిరోధక మార్గదర్శకాలు వచ్చాయి. అయితే అవి సలహా స్థాయిలోనే ఉండిపోయాయి. వాటిని అమలు పరచాల్సిన బాధ్యతను సంస్థలపై ఉంచలేదు.

ఆ మార్గదర్శకాలు వచ్చిన తరువాత కూడా యూనివర్సిటీల్లో, విద్యా సంస్థల్లో వివక్ష ఆగలేదు. అందువల్ల ఈ పరిమితులను అధిగమించాల్సిన అవసరం నుంచే 2026 నిబంధనలు రూపుదిద్దుకున్నాయి. ఇవి సమానత్వాన్ని నైతిక ఉపదేశంగా కాకుండా, సంస్థాగత బాధ్యతగా నిర్వచిస్తాయి. ప్రతి విశ్వవిద్యాలయం, కళాశాలలో సమాన అవకాశ కేంద్రాలు, సమగ్ర ప్రతినిధిత్వంతో కూడిన కమిటీలు, స్పష్టమైన ఫిర్యాదు–విచారణ విధానాలు ఏర్పాటు చేయాలని ఈ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు, మహిళలు, వికలాంగులు వంటి చారిత్రకంగా అణచివేయబడిన వర్గాల విద్యా హక్కులను రక్షించడమే వీటి మూల ఉద్దేశం.

అయితే ఈ నిబంధనలు వెలువడిన వెంటనే అగ్రకుల విద్యార్థులు కొన్ని చోట్ల, ముఖ్యంగా ఉత్తర భారత రాష్ట్రాలలో ఈ నిబంధనలను తీసివేయాలని ఆందోళన చేశారు. మండల్ కమిషన్ సమయంలో కూడా చేసినట్టు ఇప్పుడు కూడా ప్రదర్శనలు చేశారు. ఎస్సి, ఎస్టి, ఓబిసి, మైనారిటీ మత విద్యార్థులు తమ డిమాండ్ల కోసం ఎంత సుదీర్ఘ కాలంగా ప్రదర్శనలు చేసినా పట్టించుకొని ప్రభుత్వం, కోర్టులు కొద్దిమంది అగ్రకుల విద్యార్థులు కొన్ని చోట్ల ప్రదర్శన చేయగానే దొడ్డి దారిన సుప్రీం కోర్టు ద్వారా ఈ నిబంధనలపై ఆగమేఘాలపై స్టే విధించింది. అగ్రకులాలతో నిండిపోవడం వల్ల కోర్టులు పీడిత కులాల పక్షాన ఏమాత్రం నిలబడటం లేదు అన్న విషయాన్ని మరోసారి నిరూపిస్తూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యూజిసి నిబంధనలపై స్టే విధించాడు. అసలు బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి మనువాద భావజాలానికి విశ్వవిద్యాలయాల్లో పెద్దపీట వేసింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట 3–4 శాతం ఉన్న అగ్రకులాల వారికి 10 శాతం రిజర్వ్ చేసింది. విద్య కాషాయీకరణ పెద్ద ఎత్తున పెరిగిపోయింది. ఒక వైపు ఇట్లా మనువాద భావజాలాన్ని పెంచుతూ, పీడిత కుల విద్యార్థులపై దాడులకు కారణమవుతూనే మరొకవైపు బహుళ సంఖ్యాకులైన పీడిత కులాలను బుజ్జగించేందుకు ఒక వైపు యూజిసి నిబంధనలు తెచ్చి మరో వైపు సుప్రీం కోర్టు ద్వారా వాటి అమలును ఆపివేయించి కోర్టు మీద నెపం వేసే కుట్రలకు పాల్పడుతున్నది. ఇది బిజెపి కపట ద్వంద్వ నీతిని మరోసారి బయట పెడుతున్నది.

అయితే, ఈ నిబంధనల అమలుపై ఇట్లా స్టే విధించడం పట్ల పూర్వ విప్లవ విద్యార్థి వేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఇప్పటికే అనుభవిస్తున్న అసమానతలు, వివక్షలకు ఇది మరింత బలమిచ్చే ప్రమాదం ఉందని మేము భావిస్తున్నాం. అందుకే దేశవ్యాప్తంగా జేఎన్‌యూ, ఢిల్లీ, బనారస్, అలహాబాద్, ఆగ్రా, పాట్నా తదితర విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ర్యాలీలు, ధర్నాలు, సిట్–ఇన్ నిరసనలు చేపట్టి, ఈ నిబంధనలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శాంతియుతంగా ఈ నిబంధనల గురించి అలహాబాద్ విశ్వవిద్యాలయ ఆవరణలో చర్చించుకుంటున్న విద్యార్థులపై ఏబివిపి గూండాలు దాడి చేస్తుంటే పోలీసులు కూడా వారికి మద్దతుగా నిలవడం సంఘ్ పరివార్ వైఖరిని, ప్రభుత్వ వైఖరిని బయటపెడుతుంది.

ఈ ఉద్యమాలు ఆకస్మికంగా పుట్టినవి కావు; అవి సంవత్సరాలుగా వివక్షకు గురైన అనుభవాలు, గూడు కట్టుకున్న బాధ, పెరుగుతున్న రాజకీయ చైతన్యాలకు ప్రతిరూపం.

కాబట్టి,

1. యూజీసీ సమానత్వ నిబంధనలు–2026 ను ఎలాంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలి.
2. ఉన్నత విద్యా సంస్థల్లో వివక్షకు వ్యతిరేకంగా స్పష్టమైన, బాధ్యతాయుతమైన చట్టబద్ధ వ్యవస్థను నిలబెట్టాలి.

# నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా


## ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు
## అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి7 (నినాదం):**

పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్ట్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

## మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది
## ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (నినాదం):**

భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా– భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

## పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి...
## ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**తిరుపతి, ఫిబ్రవరి 7 (నినాదం):**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుదూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంబై మేయర్ పదవి బిజెపికే

## బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే
## డిప్యూటి మేయర్‌గా శివసేన కార్పొరేటర్ సంజరు శంకర్ ఘాడి
## నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక

**ముంబై, ఫిబ్రవరి 7 (నినాదం):**



ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజరు శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజరులు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

# గులిమితో క్యాన్సర్ గుర్తింపు! వైద్య రంగంలో షాక్



చెవిలో పేరుకుపోయే గులిమి... ఇప్పటివరకు మనకు అసౌకర్యంగా అనిపించే ఒక చిన్న సమస్య మాత్రమే. కానీ అదే గులిమి ఒక రోజు క్యాన్సర్‌ను ముందే హెచ్చరించే సంకేతంగా మారుతుందని ఎవరైనా ఊహించారా? బ్రెజిల్‌లోని ఫెడరల్ యూనివర్సిటీ ఆఫ్ గోయాస్ శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధన ఈ ప్రశ్నకు సంచలనాత్మక సమాధానం ఇచ్చింది. చెవి గులిమిని ఆధారంగా తీసుకుని క్యాన్సర్‌ను గుర్తించే ఈ వినూత్న పరిశోధనకు “సెరూమెనోగ్రామ్” అనే పేరు పెట్టారు. ఈ ప్రాజెక్ట్‌కు 2025 కాపెస్ అవార్డుల్లో గౌరవ ప్రస్తావన కూడా లభించింది. ఇప్పటివరకు క్యాన్సర్ నిర్ధారణ అంటే ఖరీదైన రక్త పరీక్షలు, బాధాకరమైన బయాప్సీలు, ఖరీదైన స్కాన్‌లు గుర్తొస్తాయి. కానీ ఇప్పుడు... ఒక చిన్న గులిమి నమూనాతోనే శరీరంలో దాగి ఉన్న ప్రమాదాన్ని కనిపెట్టే దశకు వైద్యం చేరింది. శాస్త్రవేత్తల మాటల్లో చెప్పాలంటే – శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడు చెవి గులిమి రసాయన కూర్పు దాదాపు ఒకేలా ఉంటుంది. కానీ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధి మొదలైన వెంటనే ఆ రసాయన సమతుల్యత మారిపోతుంది. “చెవి గులిమి ఇప్పుడు మన ఆరోగ్యానికి వేలిముద్రలా మారింది” అని ఈ అధ్యయన సమన్వయకర్త నెల్సన్ అంటోనియోసి ఫిలో వ్యాఖ్యానించారు. అంటే... మన శరీరంలో ఏం జరుగుతుందో చెవి గులిమి చెప్పగలుగుతోంది. ఈ పరిశోధనలో భాగంగా 751 మంది నుంచి గులిమి నమూనాలను సేకరించారు. క్యాన్సర్ చికిత్సలో ఉన్న 531 మందిలో ఈ పరీక్ష ఖచ్చితంగా క్యాన్సర్ ఉనికిని గుర్తించింది. ఇక వ్యాధి లేనట్లు భావించిన 220 మందిలో 5 నమూనాలు అనుమానాస్పదంగా తేలాయి. తర్వాత సంప్రదాయ పరీక్షలు చేయగా... ఆశ్చర్యకరంగా ఆ ఐదుగురికీ నిజంగానే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఈ విధానం ఎంత నమ్మదగినదో స్పష్టమైంది. ఇక్కడితో కథ ఆగలేదు. 2025లో మరో కీలక మైలురాయి చేరుకున్నారు శాస్త్రవేత్తలు. ఈ గులిమి ఆధారిత పరీక్ష ప్రీ-క్యాన్సర్ దశను కూడా గుర్తించగలదని వెల్లడించారు. అంటే వ్యాధి పూర్తిగా ప్రబలకముందే చికిత్స మొదలుపెట్టే అవకాశం. దీని వల్ల తక్కువ బాధ, తక్కువ ఖర్చు, ఎక్కువ జీవనావకాశాలు సాధ్యమవుతాయి. ’ ప్రస్తుతం నియంత్రణ నిబంధనల కారణంగా ఈ పరీక్ష బ్రెజిల్ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ఉచితంగా అందుబాటులో లేదు. అయినప్పటికీ, త్వరలోనే ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా ఇది అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని వ్యాధులను గుర్తించే దిశగా.. ఇంకా ఆశ్చర్యం ఏమిటంటే... ఇదే సాంకేతికతను ఉపయోగించి అల్జీమర్స్, పార్కిన్సన్స్, డిమెన్షియా వంటి మెదడు సంబంధిత వ్యాధులను గుర్తించే దిశగా కూడా పరిశోధనలు సాగుతున్నాయి. ఇది విజయవంతమైతే, వైద్య నిర్ధారణ రంగమే కొత్త మలుపు తిరగనుంది. ఇంతకాలం శుభ్రం చేయాల్సిన వ్యర్థంగా భావించిన చెవి గులిమి... ఇప్పుడు ప్రాణాలు కాపాడే కీలక సూచనగా మారుతోంది. ఈ బ్రెజిలియన్ పరిశోధన ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతోంది – క్యాన్సర్‌ను సకాలంలో, చవకగా, సులభంగా గుర్తించడం ఇక అసాధ్యం కాదు.

# క్యాన్సర్ ఎందుకు పెరుగుతోంది? ఎలా జయించాలి?

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంచడం, ముందస్తు నివారణకు ప్రోత్సహించడం, బాధితుల్లో ఆశను నింపడం ఈ దినం ప్రధాన ఉద్దేశ్యం. వైద్య శాస్త్రం ఎన్నో ముందడుగులు వేసినా, క్యాన్సర్ ఇప్పటికీ మానవాళికి అతిపెద్ద ఆరోగ్య సవాళ్లలో ఒకటిగా నిలుస్తోంది. భారతదేశంలోనే ప్రతి ఏడాది సుమారు 15 లక్షలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్లు వైద్య నిపుణులు అంచనా వేస్తున్నారు. గత దశాబ్దంతో పోలిస్తే క్యాన్సర్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు పట్టణాలకు పరిమితమైన ఈ వ్యాధి, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. ప్రయాణీకులకు్యాన్సర్ పెరుగుదలకు ఒక్క కారణం లేదు. మారుతున్న జీవనశైలి ప్రధాన కారణంగా నిపుణులు చెబుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పొగతాగడం, మద్యం సేవించడం, శారీరక వ్యాయామం లేకపోవడం, అధిక ఒత్తిడి, నిద్రలేమి వంటి అంశాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. దీనితో పాటు కాలుష్యం, రసాయనాల వినియోగం, పురుగుమందులు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. మహిళల్లో ముఖ్యంగా స్తన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతుండగా, పురుషుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ ఎక్కువగా నమోదవుతున్నాయి. పొగాకు వినియోగం దీనికి ప్రధాన కారణంగా మారుతోంది. ఆలస్యమే ప్రమాదం క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణం ఆలస్యంగా గుర్తించడమే. ప్రారంభ దశలో క్యాన్సర్ లక్షణాలు చాలా స్వల్పంగా ఉండటం వల్ల చాలామంది నిర్లక్ష్యం చేస్తారు. ఫలితంగా వ్యాధి ముదిరిన దశలో మాత్రమే వైద్యులను ఆశ్రయిస్తారు. ఈ ఆలస్యం ప్రాణాంతకంగా




మారుతోంది. వైద్యులు చెబుతున్న ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్ పూర్తిగా నయం కావచ్చు. అందుకే రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు, స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో కీలకం. నివారణే అసలైన విజయం క్యాన్సర్‌పై పోరాటంలో నివారణే అత్యంత శక్తివంతమైన ఆయుధం. పొగతాగడం పూర్తిగా మానడం ద్వారా నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని భారీగా తగ్గించవచ్చు. మద్యం సేవనాన్ని నియంత్రించడం, రోజూ కనీసం అరగంట శారీరక వ్యాయామం చేయడం ద్వారా శరీరంలోని హార్మోన్ల సమతుల్యత మెరుగుపడుతుంది. శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం కూడా ఎంతో ముఖ్యం. అధిక బరువు అనేక రకాల క్యాన్సర్లకు దారితీస్తుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. భారత్ తో ఆడకపోతే పోతార్రోయ్.. కట్టకట్టుకు పోతారు నక్కతోక తొక్కొచ్చాడ్రోయ్- చిచ్చరపిడుగు దొరికాడు: రసవత్తరంగా టీ20 వరల్డ్ కప్ ప్రయాణీకులకు ఆహారమే ఔషధం క్యాన్సర్ నివారణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు అందిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయి. టమాటాలో ఉండే లైకోపీన్, క్యారెట్‌లోని బీటా కెరోటిన్, బ్రోకోలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగి ఉంటాయి. పసుపులోని కర్క్యుమిన్, వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. జంక్ ఫుడ్, అధిక చక్కెర, అధిక ఉప్పు ఉన్న ఆహారాన్ని తగ్గించడం ద్వారా శరీరంపై వచ్చే భారాన్ని తగ్గించవచ్చు. నీటిని తగినంత తీసుకోవడం కూడా చాలా అవసరం. ’ మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం క్యాన్సర్ చికిత్సలో మానసిక ఆరోగ్యం కూడా కీలకం. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చాలామంది మానసికంగా కుంగిపోతారు. భయం, ఒంటరితనం, నిరాశ చికిత్సపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కుటుంబ సభ్యుల మద్దతు, స్నేహితుల ప్రోత్సాహం, సమాజం నుంచి సహకారం రోగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సానుకూల ఆలోచనలు, ధైర్యం, ఆశ రోగి పోరాట శక్తిని పెంచుతాయి. క్యాన్సర్ బాధితులను దూరం పెట్టకుండా, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ. క్యాన్సర్‌ను జయించడం క్యాన్సర్ డే సందర్భంగా వైద్యులు, ఆరోగ్య నిపుణులు ఇస్తున్న సందేశం ఒక్కటే .. క్యాన్సర్ అనేది తప్పనిసరిగా ఓటమి కాదు. అవగాహన, ముందస్తు పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, మానసిక ధైర్యం ఉంటే క్యాన్సర్‌ను జయించవచ్చు.

# రెస్టారెంట్ స్టైల్ పెరుగు వడలు.. ఇలా చేస్తే సూపర్ రుచులు!



మనం తీసుకునే ఆహారంలో బ్రేక్ ఫాస్ట్ కు చాలా ప్రాధాన్యత ఉంటుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ గా తీసుకునే ఆహారం కూడా మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగించేలా ఉండాలి. అటువంటి ఆహారాలలో దహి వడ ఒకటి. వీటినే పెరుగు వడలు అని కూడా అంటారు. ఈ పెరుగు వడలను, చాలా సాఫ్ట్ గా రెస్టారెంట్ స్టైల్ లో ఎలా తయారు చేయాలి. అలా రావాలంటే ఎటువంటి చిట్కాలను పాటించాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. పెరుగు వడలు తయారీ కి కావలసిన పదార్థాలు మినప్పప్పు- ఆరేడు గంటల పాటు నానబెట్టి మెత్తగా రుబ్బుకున్న ది ఉప్పు- రుచికి తగినంత పచ్చిమిరపకాయలు- 4 అల్లం- చిన్న ముక్క కరివేపాకు- రెండు రెమ్మలు నూనె- పావు కిలో పెరుగు వడలు తయారీ ముందుగా పెరుగు వడలు తయారు చేయడానికి మినపప్పును ఆరేడు గంటల పాటు నానబెట్టుకొని మిక్సీలో కానీ గ్రైండర్లో కానీ మెత్తగా రుబ్బుకోవాలి. ఎక్కువ నీరు పోయకుండా, కొద్దికొద్దిగా నీరు పోస్తూ రుబ్బుకోవాలి. మనం చేత్తో వడ చేసుకొని వేసుకోవడానికి ఎంత కన్సిస్టెన్సీ కావాలో అంతే ఉండేలా చూసుకోవాలి. ఈ మినపప్పుతో పాటే పచ్చిమిరపకాయలు, అల్లం, ఉప్పు, కరివేపాకు కూడా వేసి రుబ్బుకోవాలి. వడలు చేసుకున్నాక ఇలా తప్పక చెయ్యాలి పిండిని గిన్నెలో వేశాక పిండిని బాగా కలిపి బోలుగా వచ్చేలా చూడాలి. పిండి బాగా కలిపాక చిన్న ముద్దను నీటిలో వేస్తే అది తేలాలి. అప్పటిదాకా పిండిని కలపాలి. తేలినట్టు చూశాక స్టవ్ మీద పాన్ పెట్టి నూనె పోసి, నూనె కాగిన తర్వాత అందులో వడల పిండిని వడలా చేసుకుని మధ్యలో చిన్న రంధ్రం చేసి వేసి వడలు కాల్చుకోవాలి. ఆ తర్వాత వడలను తీసి నీళ్ళలో వేసి, పిండి వేరే గిన్నెలో వేసుకోవాలి. పెరుగులో వడలు ఇలా వేసుకోవాలి ఆ తర్వాత వడలను పెరుగులో వేసుకోవడానికి పెరుగులో కొద్దిగా ధనియాల పొడి, లైట్ గా సాల్ట్ కలిపి బాగా గట్టిగా, బాగా పలుచగా లేకుండా, మీడియం చిక్కగా ఉండేలా చూసుకోవాలి. అందులో కొద్దిగా పోపు వేసి కలుపుకోవాలి. ఆపై వడలు అన్నింటిని పెరుగులో నానబెట్టి ఐదారు గంటల తర్వాత తింటే వడ చాలా సాఫ్ట్ గా, టేస్టీగా రెస్టారెంట్ స్టైల్ లో ఉంటుంది.

# మద్యం తాగుతూ దమ్ము కొడుతున్నారా - అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



మద్యపానం.. ధూమపానం రెండూ హాని కరం. ఈ రెండింటిని కలిపితే మహా డేంజర్. కొత్త ఆరోగ్య సమస్యలు రావటం ఖాయం. గుండె జబ్బులు, జీర్ణ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంతమంది అప్పుడప్పుడు తాగే మద్యం, ధూమపానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదు అని భావిస్తారు. కానీ ఈ రెండింటిని కలిపి ఒకే సమయంలో చేయడం వల్ల ఆరోగ్యానికి రెట్టింపు నష్టం తప్పదని నిపుణులు హెచచరిస్తున్నారు. అసలు, ఈ రెండు కలిపి తీసుకోవం వలన ఏం జరుగుతుందో వివరిస్తున్నారు. ఇలా చేయవద్దని హెచ్చరికలు చేస్తున్నారు.చాలా మంది మద్యపానం సమయంలోనే ధూమపానం చేస్తూ ఉంటారు. దీని కారణంగా పైకి కనిపించని నష్టాలు ఎన్నో ఉన్నాయి. శరీరం పన ఒత్తిడి పెరుగుతుంది. శరీర డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది, సరైన నిర్ణయాలు తీసుకునే స్థామర్యం తగ్గేలా చేస్తుంది. ధూమపానం వల్ల ఏకకాలంలో శ్వాసకోశ వ్యవస్థపై దాడి జరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఇక ఈ రెండు కలిసినప్పుడు జీర్ణవ్యవస్థకు అసౌకర్యం, గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తు తాయి. మరిన్ని కనుగొనండి క్రీడా ఉత్పత్తులు టీవీ అంతర్జాతీయ వార్తలు ప్రకటన సేవలు ంఎ సంబంధించిన వార్తలు వీడియో వార్తల సేవ సమన్వయ లోపం వంటి తక్షణ ప్రభావాలను కూడా అనుభవిస్తారు. ధూమపానం, మద్య పానం విడివిడిగా శరీరంలో ముఖ్యమైన అవయవాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి రెండు కలిపి తీసుకోవటం వలన ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ధూమపానం ఊపిరితిత్తులను దెబ్బతీస్తే, మద్యపానం కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవి రెండు కలిసి గుండె ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి. శరీరంలో అవయవాలన్నీ ఇబ్బందులకు గురి అవుతాయి. ఆరోగ్యానికి ప్రమాదం ఈ రెండు కలవటం వలన ఒకే సారి రక్తపోటు పెరిగి గుండెపై అధిక ఒత్తిడి పడుతుంది. కాల క్రమేణా ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుంది. తరచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడాల్సి వస్తుంది. పునరుత్పత్తి ఆరోగ్యం దెబ్బతింటుంది. సంతానోత్పత్తి తగ్గడంతోపాటు లైంగిక సామర్థ్యం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. ధూమపానం, మద్యపానం కలిపి చేయడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యల బారిన పడాల్సి వస్తుంది. ంటలవతీబితిబవఎవనిబ దీర్ఘకాలిక మద్యపానం వల్ల కాలేయ సిర్రోసిస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలిక ధూమపానం వల్ల బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. యువకులు, మధుమేహం ఉన్న వారు, శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారికి ఇవి మరింత హానిని కలిగిస్తాయి. యువకులు చిన్న వయసులోనే వీటిని అలవాటు చేసుకోవడం వల్ల వ్యసనంగా మారడంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రాయలసీమ స్పెషల్ శనగకాయ పచ్చడి ఇలా చేస్తే బెస్ట్..!

వంటింట్లో శనగకాయ పచ్చడి (వేరుశనగ పల్లీల పచ్చడి) కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇది కేవలం టిఫిన్లలోకే కాకుండా, వేడివేడి అన్నంలోకి కూడా అద్భుతంగా ఉంటుంది. కాగా మాంసాహారంతో సమానమైన ప్రోటీన్ పల్లీల్లో ఉంటుంది. అలానే ఇందులో గుండెకు మేలు చేసే మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. తక్కువ పరిమాణంలో తిన్నా ఎక్కువ శక్తిని ఇస్తుంది. ఆరోగ్య ప్రయోజనాలు.. ఈ పచ్చడిని ఫ్రిజ్‌లో 1-2 రోజులు నిల్వ చేసుకోవచ్చు. వేరుశెనగల్లో ప్రోటీన్, మంచి కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఎనర్జీ ఇవ్వడంలో ఇది చాలా మంచిది. పల్లీలు కాలిపోకుండా మధ్యమంటపై వేయించడం చాలా ముఖ్యం. అలానే ఎక్కువ పులుపు ఇష్టంలేనివారు చింతపండు పరిమాణం తగ్గించుకోవచ్చు. వెల్లుల్లి ఇష్టంలేనివారు తీసేయొచ్చు, కానీ రాయలసీమ ఫ్లేవర్ కోసం ఇది బెస్ట్. ఈ పచ్చడిని 10 నిమిషాల్లోనే సులభంగా తయారు చేయవచ్చు. ంశ్రీబనీ ఖీవజీట “రెస్టారెంట్ స్టైల్ ‘గ్రీన్ మిర్చి చికెన్’.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..!” కావలసిన పదార్థాలు.. వేరుశెనగ గుళ్లు (పల్లీలు) – 1 కప్పు“ఖాళీ కడుపుతో ఈ వాటర్ తీసుకుంటే చాలు.. క్లీన్” పచ్చిమిర్చి – 5-6 (కారం తగినట్లు) చింతపండు – చిన్న నిమ్మకాయంత వెల్లుల్లి రెబ్బలు – 4-5 జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతిఎవ “పది నిమిషాల్లో తయారయ్యే మిక్స్‌డ్ వెజిటబుల్ పచ్చడి.. ఇలా చేస్తే అన్నం మెతుకు మిగలదు!” జీలకర్ర –ా స్పూన్ ఉప్పు – తగినంత నూనె – 2 స్పూన్లు ంటలవతీబితిబవఎవనిబ పోపు కోసం: ఆవాలు –ా స్పూన్ మినపప్పు – 1 స్పూన్ కరివేపాకు – కొద్దిగా ఎండుమిర్చి – 1 (ఐచ్ఛికం) తయారీ విధానం.. ముందుగా బాణలిలో వేరుశెనగ గుళ్లను మోస్తరు మంటపై దోరగా వేయించాలి. పల్లీలు బాగా చల్లారిన తర్వాత తొక్కలు తీసేసి పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో కొద్దిగా నూనె వేసి పచ్చిమిర్చులను స్వల్పంగా వేయించాలి. ఇలా చేస్తే పచ్చడి వాసన, రుచి బాగా వస్తాయి. చల్లారిన పల్లీలు, వేయించిన పచ్చిమిర్చి, చింతపండు, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు అన్నింటిని మిక్సీ జార్‌లో వేసి అవసరమైతే కొద్దిగా నీళ్లు పోసి మెత్తగా రుబ్బాలి. మీకు నచ్చినట్లుగా కొంచెం రఫ్‌గా లేదా మెత్తగా చేసుకోవచ్చు. చిన్న బాణలిలో నూనె వేడి చేసి ఆవాలు, మినపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు వేసి పోపు పెట్టాలి. ఈ పోపును పచ్చడిలో కలిపితే రుచి మరింత పెరుగుతుంది.



# ఇది గ్రేట్ న్యూస్.. ట్రంప్‌నకు థాంక్స్: మోదీ



ఢిల్లీ : భారత్– అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఇరుదేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్ న్యూస్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

"భారత్, అమెరికాలకు ఇది మంచి శుభవార్త. ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశాం. మన దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషి చేసిన ట్రంప్‌నకు కృతజ్ఞతలు. ఇది మన భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భారత్‌లోని రైతులు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దీన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు.

# 'హౌడీ మోదీ' కంటే.. నమస్తే ట్రంప్‌దే పైచేయి

## ట్రేడ్ డీల్‌పై కాంగ్రెస్ విమర్శలు



ఢిల్లీ : భారత్– అమెరికా మధ్య ఖరారైన మధ్యంతర వాణిజ్య ఒప్పందం పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ట్రేడ్ డీల్‌లోని వివరాల ప్రస్తావన సరిగ్గా లేవని పేర్కొంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లను ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది.

కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ట్రేడ్ డీల్ గురించి భారత్– అమెరికా చేసిన సంయుక్త ప్రకటనలో వివరాలను సరిగ్గా ప్రస్తావించలేదు. కానీ, భారత్ ఇక రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోదని తెలుస్తుంది. ఒకవేళ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తే మన వస్తువులపై 25శాతం సుంకాలు తిరిగి విధించవచ్చని అగ్రరాజ్యం ప్రకటించింది. దేశంలోని రైతుల ప్రయోజనాలను దెబ్బతీసి మరీ.. అమెరికన్ రైతులకు సాయం చేకూరేలా భారత్ దిగుమతులపై సుంకాలు తగ్గించనుంది. యూఎస్ దిగుమతులు మూడు రెట్లు ఎక్కువవడంతో మన వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. మనకు చెందిన ఐటీ, ఇతర సేవల ఎగుమతులపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఈ క్రమంలో మన ఎగుమతుల్లోని కొన్ని వస్తువులు గతంలోకన్నా ఎక్కువ సుంకాలు ఎదుర్కోవాల్సి వస్తుంది' అని రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా 'హౌడీ మోదీ' కంటే.. 'నమస్తే ట్రంప్' పైచేయి సాధించారంటూ జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగానే కొనసాగబోడంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఇక, మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్– అమెరికా శనివారం సంయుక్త ప్రకటన చేశాయి. దీనిలో భాగంగా భారత దిగుమతులపై ఉన్న 50 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గించనున్నట్లు అమెరికా తెలిపింది. ఈ ఒప్పందంతో భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

# ఉక్రెయిన్- రష్యా యుద్ధం.. డెడ్‌లైన్ విధించిన అమెరికా



ఢిల్లీ : ఉక్రెయిన్- రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరుపక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.


"ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరఫున అంగీకారం తెలిపినట్లు చెప్పారు.

### అటు చర్చలు.. ఇటు ఆంక్షలు: ఇరాన్‌పై ట్రంప్ భిన్న వైఖరి

దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుధాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు.

అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# భారత్ - అమెరికా... మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు



ఢిల్లీ : భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. దీనికి సంబంధించి ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్యఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటుచేసినట్లు ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి.

ఈ చర్చల్లో కీలక పాత్ర పోషించిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజా మధ్యంతర ఒప్పందాన్ని చరిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఇది భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని.. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఎగుమతులు పెరగడంతో దేశవ్యాప్తంగా మహిళలు, యువతకు లక్షలాది కొత్త ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. దుస్తులు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన యంత్రాలు వంటి కీలక రంగాలకు లాభదాయకమన్నారు. ఇక, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా తెలిపింది. తమ దేశం నుంచి భారీగా ఇంధనం, గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు అంగీకరించినట్లు వెల్లడించింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని పేర్కొంది.

### వీటిపై ఎలాంటి రాయితీలు లేవు..

తాజా ఒప్పందంలో భాగంగా మొక్కజొన్న, గోధుమ, బియ్యం, సోయా, సుగంధ ద్రవ్యాలు, ధాన్యాలు, నూనెగింజలు, పౌల్ట్రీ, పాలు, జున్ను, ఇథనాల్, పొగాకుతో పాటు కొన్నిరకాల కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులపై సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదని గోయల్ తెలిపారు. అన్ని వాణిజ్య చర్చల్లో రైతుల ప్రయోజనాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు.

### అదనపు సుంకాల తొలగింపు

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో గతేడాది భారత వస్తువులపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజా ఒప్పందం నేపథ్యంలో వాటిని తొలగిస్తున్నట్లు యూఎస్ పేర్కొంది. ఈమేరకు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. ఇది ఫిబ్రవరి 7 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే రానున్న 10 ఏళ్లలో రక్షణ సహకారం విస్తరించుకునేందుకు ఇరుదేశాలు ఓ ఫ్రేమ్‌వర్క్‌కు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది.

# నడి సంద్రంలో చమురు స్మగ్లింగ్..

## పట్టుకున్న కోస్ట్‌గార్డ్



ఢిల్లీ : నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ చేస్తున్న ఓ ముఠాను భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమర్థవంతంగా అడ్డుకున్నారు. ముంబయికి 100 నాటికల్ మైళ్ల దూరంలో నిర్వహించిన ఆపరేషన్‌లో మూడు నౌకలను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానస్పద కదలికలను కోస్ట్‌గార్డ్ అధికారులు గుర్తించారు. దీంతో సమీపంలోని ఓడల రాకపోకలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. సిబ్బందిని విచారించారు. ఈ క్రమంలో చమురు స్మగ్లింగ్ బండారం బయటపడింది.

ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న వివిధ దేశాల నుంచి తక్కువ ధరకు చమురును సేకరించి పెద్దమొత్తంలో దానిని అక్రమంగా రవాణా చేసేందుకు ఈ ముఠా కొత్త విధానాన్ని రూపొందించిందని కోస్ట్‌గార్డ్ అధికారులు పేర్కొన్నారు. ఈ చమురును అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇలా చేస్తూ భారత్‌తో సహా తీర ప్రాంత రాష్ట్రాలకు చెల్లించాల్సిన కస్టమ్స్ సుంకాలను ఎగ్గొడుతున్నట్లు అధికారులు గుర్తించారు.

వివిధ దేశాల్లో పనిచేసే హ్యాండ్లర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా నడుస్తుందని గుర్తించినట్లు తెలిపారు. ఎవరికీ పట్టుబడకుండా ఉండేందుకు తరచూ ఓడల గుర్తింపులను మారుస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఇక, నౌకలను అదుపులోకి తీసుకొని.. తదుపరి దర్యాప్తు కోసం ముంబయికి తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ముఠా సభ్యులను స్థానిక పోలీసులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# ఎన్‌సిసి ఫస్ట్ ఆఫీసరుగా నరేంద్రబాబుకు ఉద్యోగోన్నతి




**నెల్లూరు :** వృత్తి రీత్యా వీరు స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయులుగా మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్, వెంగళరావు నగర్ నెల్లూరు నందు పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 28 సంవత్సరాల ఏడు మాసాలు పూర్తి చేసుకున్నారు.

09 ఆగస్టు 2012 నుంచి 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు నందు కేర్ టేకర్ ఆఫీసర్ గా 27 అక్టోబర్ 2013 వరకు సేవలందించారు. 28 అక్టోబర్ 2013 నుంచి థర్డ్ ఆఫీసర్ హోదాలో 01 డిసెంబర్ 2021 వరకు విశేషసేవలందించారు. 02 డిసెంబర్ 2021 నుంచి సెకండ్ ఆఫీసర్ హోదాలో తన వంతు సామాజిక బాధ్యతగా సమాజాన్ని చైతన్య పరిచే పలు ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి,పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటి పెంచి పెద్దచేశారు.పునీత్సాగర్ అభియాన్, స్వచ్ఛతాహి సేవ, స్వచ్ఛభారత్ అభియాన్, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, జాతీయ ఓటర్ల దినోత్సవం, జాతీయ బాలిక దినోత్సవం, జాతీయ యువజన దినోత్సవం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, ప్రపంచ నదుల దినోత్సవం, అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం, ఇండియన్ కోస్ట్ గార్డ్ డే, వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే, గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి, జాతీయా ఏకతా దివస్, కార్గిల్ విజయ్ దివస్, ఎన్సిసి డే, ఇండియన్ నేవీ డే, ఏక్ గంట ఏక్ దిన్ శ్రమదాన్ కార్యక్రమం, వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ, వరల్డ్ క్యాన్సర్ డే ర్యాలీ, ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులకు సంఘీభావం తెలుపుతూ నిర్వహించిన ర్యాలీ, ఆపరేషన్ సింధూర్ అవగాహన సదస్సు, వందేమాతరం జాతీయ గేయం రచించబడి 150 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమం, యాంటీ టొబాకో డే, యాంటీ డ్రగ్స్ డే, రహదారి భద్రత వారోత్సవాల ర్యాలీ, ఫిట్ ఇండియా 3 కి.మీ.రన్, సాయిధర్ దళాల పతాక దినోత్సవ నిధి విరాళాల సేకరణ, డిజాస్టర్ మేనేజ్మెంట్, కేరళలో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో 77,000 ప్రజల నుంచి విరాళాలు సేకరించి కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు ద్వారా డిడి రూపంలో పంపించారు.

నిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ తన విశిష్ట సేవలు ద్వారా జిల్లా అధికారుల ప్రజల మన్ననలు పొందిన గుండాల నరేంద్రబాబు ఎన్సిసి క్యాడేట్లలో దేశభక్తి సేవా భావం క్రమశిక్షణ జాతీయ సమైక్యత పోరాటపటిమ, సహకార గుణం నాయకత్వ లక్షణాలు, శ్రమ విలువ మొదలైన లక్షణాలను ఎన్సిసి అధికారిగా చక్కటి శిక్షణనిస్తూ వారిని భావి భారత సైనికులుగా తీర్చిదిద్దుతున్నారు. పలు సందర్భాలలో జిల్లా ప్రముఖులతో జిల్లాఉన్నతాధికారులతో నరేంద్రబాబు చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు భాగస్వాములై విశిష్ట సేవలు అందజేసి అధికారుల అనధికారుల మన్ననలు పొందారు. ఎన్సిసి ఆఫీసరుగా వీరు అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల ఎన్సిసి డైరెక్టరేట్ స్థాయిలో ఎన్సిసి బెస్ట్ ఆఫీసర్ అవార్డును 2024 -25 సంవత్సరానికి గాను హైదరాబాదులోని ప్యారీసన్ డిఫెన్స్ గ్రౌండ్ నందు నిర్వహించబడిన ఎన్సిసి దినోత్సవ వేడుకల్లో ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమడోర్ వి. మధుసూదన్ రెడ్డి గారి నుంచి 24 నవంబర్ 2024న అందుకోవడం వీరి విశిష్ట సేవలకు నిదర్శనం.

భారత ప్రభుత్వం రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా ప్రస్తుతం సెకండ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న గుండాల నరేంద్ర బాబు 08 నవంబర్ 2025 నుంచి ఫస్ట్ ఆఫీసర్ గా పదోన్నతి పొందారని 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి, నెల్లూరు లెఫ్టనెంట్ కమాండర్ గణేష్ గొదన్గవే కమాండింగ్ ఆఫీసర్ నేడు ఉత్తర్వులు జారీ చేశారని నరేంద్ర బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు.

తెలుగు ఉపాధ్యాయినిగా విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని తెలుగు భాష ఎడల అభిమానాన్ని అభిరుచిని ఆసక్తిని అనురక్తిని పెంపొందిస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యాశాఖ అధికారుల తల్లిదండ్రుల విద్యార్థుల మన్ననలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో వీరు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని 2022లో సెప్టెంబర్ 5వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజయవాడలో అందుకున్నారు.

అంతేకాకుండా గణతంత్ర దినోత్సవ పురస్కారాలను అప్పటి జిల్లా కలెక్టర్లు 2011లో కే. రామ్ గోపాల్ ఐఏఎస్,,2020లో ఎం.వి. శేషగిరి బాబు ఐఏఎస్, 2024లో ఎం.హరి నారాయణన్, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గుండాల నరేంద్రబాబు విభిన్న రంగాలలో అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గణతంత్ర దినోత్సవ పురస్కారాన్ని అందజేసి అభినందించారు.

నేడు ఉద్యోగోన్నతి పొందిన ఉత్తర్వులు అందిన సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సి. మంజులవాణి, ఉపాధ్యాయులు, ఎన్సిసి లెఫ్టెంట్ కమాండర్ గణేష్ గొదంగవే, ఇతర ఎన్సిసి అధికారులు నరేంద్రబాబుకు అభినందనలు తెలియజేశారు.





# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గజపతినగరం :** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను కాలరాసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ముందుగా సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం టివి రమణ మాట్లాడుతూ కేంద్రలో మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట మరణ శాసనంగా మారనున్నాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ లను రద్దు కోసం, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రక్షించుకునేందుకు సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం, విఒఎ, ఆర్పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగాగుర్తించాలని, ముఠా, ఆటో బిల్డింగ్, తోపుడుబళ్ళు, గ్రిగ్ వర్కర్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి జ్యోతి, పి.కుమారి , ఎం సుభాషిని, దమయంతి, కె.రాము, రాంబంటు, లక్ష్మణరావు, కనకమహాలక్ష్మి, తిరుపతిరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాకోటి రాములు పాల్గొన్నారు.




# రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

## - లలిత్ బోహ్రారిటైరింగ్ రూమ్‌లు ప్రారంభం

**విజయనగరం :** రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే రైల్వేశాఖ ప్రథమ లక్ష్యమని వాల్తేరు రైల్వే డివిజన్ డివిజనల్ మేనేజర్ లలిత్ బోహ్రా తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన రిటైరింగ్ రూమ్‌లు, డార్మెటరీరూమ్‌లను శుక్రవారం డిఆర్ఎం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయనగరం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం 1లో ఏర్పాటు చేసిన ఈ రూమ్‌లను ప్రయాణికులు వినియోగించుకోవాలన్నారు. ఐఆర్‌సిటిసి ద్వారాప్రయాణికులకు ప్రత్యేకమైన సర్వీసు అందిస్తున్నారని అన్నారు. ఈరూములను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. ఇందులో షూట్ రూమ్ 3గంటలకు గాను రూ.800, 24 గంటలకు రూ.3,500, డీలక్స్ డబుల్ బెడ్ రూమ్ ఎసి 3 గంటలకు రూ.550, 48 గంటలకైతే రూ.3వేలు ఉంటుందన్నారు. డార్మెటరీ సింగిల్ రూమ్ బెడ్స్ మూడు గంటలకు రూ.300కు ఇస్తారన్నారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.పవన్ కుమార్, రీజినల్ మేనేజర్ అనూజ్ దత్త , విజయనగరం రైల్వే స్టేషన్ మేనేజర్, ఐఆర్‌సిటిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సావిత్రి నగర్ ప్రజల అభిమానం మరువలేను...

## - ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు ఎన్నికల ప్రచారం ప్రారంభం.

## - కొండంత అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు







**యానాం :** యానాం సావిత్రి నగర్ ప్రజలు తన పట్ల చూపిస్తున్న ప్రజా అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు తోటరాజు అన్నారు. మరికొద్ది రోజుల్లో యానం నియోజకవర్గం లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ఆయన శుక్రవారం ఉదయం నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా స్థానికంగా ఉన్న పలు ఆలయాలలో తోటరాజు పూజలు నిర్వహించి అనంతరం శివారు గ్రామమైన సావిత్రి నగర్ గ్రామం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తోటరాజుకి స్థానిక నాయకులు, గ్రామస్తులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సావిత్రి నగర్ లోని ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి రానున్న ఎన్నికలలో తనను బలపరిచి గెలిపించాలని కోరారు. ఇంటింటికి వస్తున్న తోట రాజుకి గ్రామస్తులు పూలతో స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా తోటరాజ మాట్లాడుతూ సావిత్రి నగర్ గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. నా తొలి అడుగు మీతోనే కార్యక్రమం దగ్గర నుండి సావిత్రి నగర్ గ్రామ ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో తనకు ఒక అవకాశం ఇస్తే సావిత్రి నగర్ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కర్రీ పేర్రాజు, ప్రెస్సింగ్ బాబి, కదలి సుబ్రహ్మణ్యం, కాయ రాజు, మల్లాడి దాసు దండుప్రోలు రామకృష్ణ, ఓలేటి అప్పారావు, లంకే శ్రీను, ధన ప్రకాష్ , కోన సూరిబాబు, తోటబ్రదర్స్, గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.








# ఎటిఎల్ ల్యాబ్ కార్యక్రమాలు సమర్ధ వంతంగా నిర్వహించండి

## -డిఇఓ వాసుదేవరావు

**రాజమహేంద్రవరం :** పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు ఎ టి ల్యాబ్ లను సమర్ధవంతం గా ఉపయోగించుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్ చార్జ్ ల తో నెలవారీ సమీక్షా సమావేశం లో అయన పాల్గొన్నారు. విద్యార్థుల పాఠ్య పుస్తకం లోని ప్రాజెక్టు లను ఎ టి ల్యాబ్ లో చేసేందుకు వీలుగా ఎస్ సి ఈ ఆర్ టి రూపొందించిన కరదీపికలను(మూడ్యూల్స్) ఉపాధ్యాయులకు అందచేశారు. ల్యాబ్ లో చేసిన ప్రాజెక్టు లను అటల్ డాష్ బోర్డు లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ ఆఫీసర్ జి వి ఎన్ ఎస్ నెహ్రూ, జిల్లాలోని 20 పాఠశాలల అటల్ ల్యాబ్ ఇన్ చార్జ్ లు పాల్గొన్నారు.



# మోహన్ బాబు, మంచు విష్ణును అరెస్టు చేయాలి

**విజయనగరం :** ఫీజులు తగ్గించాలని కోరిన ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టిన సినీనటుడు మోహన్ బాబు, మంచు విష్ణు లను అరెస్టు.చేసి మోహన్ బాబు విద్యాసంస్థలను మూసి వేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు డి.రాము, నాగభూషణం డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక తోటపాలెం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, మయూరి జంక్షన్ మీదుగా మరల ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచు మోహన్ బాబు విద్యా సంస్థ లో ఫీజులు అధికంగా వసూలు చేశారని, వసూలు వసూలు చేసిన డబ్బులను తిరిగి విద్యార్థులకు ఇచ్చేయాలని కోర్టు చెప్పిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్ ఐ నాయకులను మోహన్‌బాబు బౌన్సర్లు కిడ్నాప్ చేసి తీసుకెళ్లడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల నుండి వసూలు చేసిన అదనపు ఫీజును చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురి చేసిన మోహన్ బాబు, మంచు విష్ణులను తక్షణమే అరెస్టు చేయలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజులు వెనక్కి ఇచ్చే వరకు పోరాటం ఆగదని తర్వాత పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్దులు పాల్గొన్నారు.



# డిఇఓ కస్పా హైస్కూలు పరిశీలన

**విజయనగరం :** డిఇఓ మాణిక్యం నాయుడు శుక్రవారం నగరంలోని కస్పా హైస్కూలును సందర్శించారు. వందరోజుల యాక్షన్‌ప్లాన్ లో భాగంగా 10వ తరగతి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. కస్పా ఉన్నత పాఠశాలలో టెన్త్‌పరీక్షలకు 257 మంది హాజరు కానున్నారు. వీరిలో రైజింగ్ స్థాయిలో ఉన్నటువంటి విద్యార్థులను షైనింగ్ స్టార్ లోకి మార్చటానికి తగు సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు 9వ తరగతి వరకు చదవటం రాయటం రాని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.


### పాఠశాలలో విగ్రహాలను ఆవిష్కరణ

నగరంలోని ఫూల్‌బాగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమసొంత నిధులు రూ.50వేలు ఖర్చుతో ఏర్పాటు చేసిన విగ్రహాలను శుక్రవారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, డిఇఓ మాణిక్యంనాయుడు ఆవిష్కరించారు. వీటితో పాటు పాఠశాల గేటు గోడలను రూ.5 లక్షలతో ఉపాద్యాయులంతా కలసి బాగు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విగ్రహాలు ఏర్పాటు ద్వారా గత చరిత్ర తెలియడంతో పాటు జాతీయత భావాన్ని పెంపొందిస్తాయన్నారు.

# విద్యా మాఫియా...

ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం కొత్తేమీ కాదు! మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా రాష్ట్రంలో కొత్త పరిణామమే! ఉదారవాద ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం.

మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది కూడా! విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి



నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే ఎస్ఎఫ్ఐ సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల



## ఆత్మ చైర్మన్ సుధా రాణికి వ్యవసాయ అధికారుల అభినందన

**ఉప్పలగుప్తం :** ఆత్మ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఉప్పలగుప్తం కు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు చిక్కం సుధారాణి,జనసేన నాయకుడు సూర్య మోహన్ దంపతులను ఆమె స్వగృహంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు అభినందించారు. సుధారాణి కి దుశ్శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. అభినందించిన వారిలో వ్యవసాయ శాఖ ఎడిఎ ,జి.కెన్నెడి,వ్యవసాయ అధికారులు జి.కుమార్ బాబు,కె.ప్రవీణ్,కె.విజయ్,ఎఇఒ,ఆదిత్య కుమార్,విఎఎలు మణికంఠ,లక్ష్మీ,దుర్గ తదితరులు ఉన్నారు.



## వైసిపి నేత రమేష్ రాజుకు నేతల అభినందన

**ఉప్పలగుప్తం :** అమలాపురం నియోజకవర్గం వైసిపి నేత,మాజీ సొసైటీ చైర్మన్ జంపన రమేష్ రాజు ను ఆయన స్వగృహం లో శుక్రవారం వైసిపి నేతలు మర్యాద పూర్వకంగా కలిసారు.పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన అంశాలను వారు చర్చించారు.కలిసిన వారిలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత కుంచే రమణారావు,భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, నాయకులు వేగిరాజు సాయి రాజు,నేలపూడి సుగంధ కుమార్,పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## బాధితునికి వైసిపి నేత రమణారావు ఆర్థికసాయం

**అమలాపురం :** అమలాపురం రూరల్ మండలం రావుల చెరువు కు చెందిన రెడ్డి సాయి కిరణ్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడి ఆసుపత్రి లో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న రెడ్డి సాయి కిరణ్ ను శుక్రవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత కుంచే రమణారావు పరామర్శించారు. చికిత్స కు సాయి కిరణ్ కు రమణారావు ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,నాయకులు వేగిరాజు సాయి రాజు,గుత్తుల రాంబాబు, కుమార్,నేలపూడి సుగంధ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, రావులచెరువు యువత పాల్గొన్నారు.



## ఎఫ్‌టిసిఆర్ఎల్, ఎంటిఎస్ ఉద్యోగుల దీక్షలకు సిఐటియు సంఘీభావం

**యానాం :** కేంద్రపాలిత ప్రాంతం యానం పీడబ్ల్యుడి ఆఫీస్ వద్ద గత ఐదు రోజుల నుండి ఎఫ్ టి సి ఆర్ ఎల్,ఎం టి ఎస్ గా పనిచేస్తున్న ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ యానం సిఐటియు నాయకులు శ్రీనివాస్‌రావు సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాండిచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రంగస్వామి గారు అసెంబ్లీ సాక్షిగా 10 సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ రెగ్యులర్ చేస్తానని హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత 14 సంవత్సరాలుగా పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వోచరు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలనుండి పని చేస్తున్న వారికి పిఎఫ్, ఈఎస్ఐ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా వీరందరికీ ఇఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## బంగారం చోరీ కేసు నమోదు

**ఆకివీడు :** మహిళ మెడలో నుంచి బంగారం గొలుసు చోరీ ఘటనపై ఆయకుడి పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు ఎలా ఉన్నాయి.బాత్రూం కి వెళ్ళిన మహిళ మెడ నుంచి నాలుగు కాసుల బంగారు చైను దొంగిలించిన సంఘటన శుక్రవారం ఆకివీడులో తీవ్ర సంచలనం కలిగించింది. స్థానిక గుమ్ములూరు రోడ్డులోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన చెన్నం శెట్టి మౌనిక శుక్రవారం తెల్లవారుజామున ఇంటి వెనకాల ఖాళీ స్థలంలో ఉన్న బాత్రూం కి వెళ్ళింది. అయితే బాత్రూం పైన నక్కి ఉన్న అగంతకుడు వెంటనే ఆమె పైకి దూకి కత్తితో బెదిరించాడు. మెడలోని నాలుగు కాసుల బంగారపు చైన్ లాగి పట్టుకుని వెళ్లిపోయాడు. మెడపై కత్తి పెట్టడంతో కేకలు వేయలేకపోయానని బాధితురాలు తెలిపింది. ఈ సంఘటనకు పై ఆకివీడు ఎస్ఐ హనుమంత నాగరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## 12న గ్రామ పంచాయతీల్లో సమ్మె

### - ఇంద్రపాలెం పంచాయతీలో వేతన బకాయిల కోసం 9న కలెక్టరేట్ వద్ద ధర్నా




**కాకినాడ రూరల్ :** గ్రామ పంచాయతీ కార్మికులకు 21 వేల జీతం ఇవ్వాలని, టెండర్లు రద్దు చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఫిబ్రవరి 12 న సమ్మెను కాకినాడ రూరల్ గ్రామ పంచాయతీల్లో కూడా జయప్రదంగా నిర్వహించాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. కాకినాడ సుందరయ్య భవన్లో పెంకె వీరభద్రం అధ్యక్షతన యూనియన్ సమావేశం జరిగింది. ఈసమావేశ వివరాలను యూనియన్ కార్యదర్శి చింతపల్లి అజయ్ కుమార్ ఈప్రకటనలో తెలియజేశారు.

సమాజంలో ఎవరూ చేయలేని పనిని చేస్తూ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో తమ విధులు నిర్వహిస్తున్నారు. అతి తక్కువ జీతాలతో పనులు చేస్తూ పస్తులతో, అప్పులతో కాలం గడుపుతున్నారు. కాకినాడ రూరల్ మండలంలో అనేక పంచాయతీల్లో నెలలు తరబడి జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. ఇంద్రపాలెం పంచాయతీలో సెప్టెంబర్ నెల నుండి జనవరి నెల వరకూ 5 నెలల జీతాలు బకాయిలు, తూరంగిలో రెండు నెలలు కార్మికుల జీతాలు బకాయిలు ఉన్నాయి. అనేక పంచాయతీల్లో బకాయిలు ఉన్న కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రతి కార్మికునికి 21 వేల జీతం ఇవ్వాలని, టెండర్ల విధానం రద్దు చేయాలని, లేబర్ కోడ్ లు, రద్దు చేయాలని, ప్రభుత్వరంగ పరిశ్రమలు రక్షించాలని, 2005 ఉపాధి హామీ పథకం కొనసాగించాలని తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను మరియు గ్రామ పంచాయతీలలో సమ్మెను జయప్రదం చేయాలని కార్మికవర్గానికి సమావేశం పిలుపునిచ్చింది.

ఇంద్రపాలెం, తూరంగి తదితర పంచాయతీల్లో బకాయిలుగా ఉన్న జీతాల సాధనకై ఫిబ్రవరి 9 వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈధర్నా కార్యక్రమంలో సంఘీభావంగా మిగిలిన పంచాయతీ కార్మికులు కూడా పాల్గొనాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈసమావేశంలో బి మారేష్, పి శివరామకృష్ణ, వి శ్రీనివాస్, పి నాగేంద్ర, పి వీరబాబు, ఎస్ సూరిబాబు, ఎం రాజు, ఎస్ నాగు, దుర్గ ప్రసాద్, అప్పారావు, రమేష్ వాసంశెట్టి చందర్రావు, సిఐటియు మండల కార్యదర్శి టి రాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**రాజమహేంద్రవరం :** విద్యార్థుల రోలు, హాజరు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్బన్ రేంజ్ డి ఐ బి. దిలీప్ కుమార్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎయిడెడ్ పాఠశాలల రోలు హాజరు ప్యూరిఫికేషన్ లో భాగంగా శుక్రవారం ఉదయం బైపాస్ రోడ్డులో గల పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల రోలు,హాజరును పరిశీలించారు. మూల్యాంకనా పుస్తకాలను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులు హాజరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతిరోజు ఉదయం అసెంబ్లీ సమయానికే నూరు శాతం హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. మండల మానిటరింగ్ టీమ్ అర్బన్ లో అన్ని పాఠశాలలను సందర్శిస్తోందని, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సంబంధిత రికార్డులన్నీ అప్డేట్‌గా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రధానోపాధ్యాయిని వి.పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూనవరం సర్పంచి చెక్కు పవర్ రద్దు...

### - అవినీతి తిమింగలాల గుట్టురట్టు చేసిన అధికారులు

### - అక్రమాలపై పోరాటంలో రవీంద్ర విజయం



**కూనవరం :** పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ కూనవరం మండలం కూనవరం మేజర్ పంచాయతీలో జరిగిన అవినీతిపై కొక్కెరపాటి రవీంద్ర ఆరు నెలల కాలం పాటు సుదీర్ఘ అలుపెరగని పోరాట ఫలితం కూనవరం సర్పంచి చెక్ పవర్ అధికారులు రద్దు చేయడం జరిగింది. టేకులబోరులో మీడియా మిత్రుల సమావేశం ఏర్పాటుచేసిన సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ అనేక దఫల పోరాట ఫలితం కోట్ల అవినీతి జరగగా డిఎల్పిఓ ఆఫీస్ లో ఫైల్ వెరిఫికేషన్ చేసిన సందర్భంలో బయటపడ్డ అవినీతి 25 లక్షల పైచిలుకు అధికారులు తేల్చారని ఇంకా చాలా అవినీతి ఉందని వాటన్నిటిని బయటపెట్టే అంతవరకు ఈ అవినీతిపై పోరాటం చేస్తామని రవీంద్ర అన్నారు. అదేవిధంగా ఈ పోరాటంలో అనేక ఇబ్బందులు కేసులు ఎన్ని ఎన్నో సమస్యలు ఎదురైనా గాని రాజీ లేకుండా పోరాటం చేశానని ఆ పోరాట ఫలితం ప్రజలకు మంచి జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కూనవరం పంచాయతీ అవినీతి బయటపెట్టే విషయంలో తన స్వార్ధ ప్రయోజనాలు ఏమీ లేవని పంచాయతీలో అవినీతి జరిగిందని అట్టి విషయంలో ప్రజలకు మంచి చేయాలని కంకణం కట్టుకొని న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపకూడదని ఆయన పోరాటం సాగించిన ఫలితం ఈరోజు ప్రజలకు మంచి జరిగిందని అన్నారు. అదేవిధంగా నాపై కూనవర పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించానని కుటమికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేశారని అది తప్పుడు ప్రచారం అని నీటిపారుదల శాఖ మినిస్టర్‌కి దరఖాస్తు ఇచ్చే సందర్భంగా నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ మరియు ఇతర విషయాలలో మంచి చేసే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఎవరైతే కూనవరం మేజర్ పంచాయతీ లో అవినీతిపరుల అవినీతిని బయటపెట్టి ప్రజల సొమ్మును ప్రజల వద్దకు చేర్చాలని లేకపోతే కూటమికి చెడ్డ పేరు వస్తుందని మంచి చేసే కూటమి ప్రభుత్వంకి చెడ్డ పేరు రాకూడదని మంత్రి గారికి ఫిర్యాదు చేశానని అన్నారు.అదేవిధంగా కూనవరం పంచాయతీ అవినీతి విషయంలో కూనవరం పంచాయతీ సంబంధించి ఎవరు సపోర్ట్ లేదని నేను వ్యక్తిగతంగా పోరాటం చేశానని నా వెనుక అనేకమంది ఉండి నడిపించారనే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు మానుకోవాలని ఎవరో సహాయం తీసుకొని ముందుకు వెళ్లవలసిన అవసరం లేదని నాతో వచ్చే కొంతమంది వ్యక్తులను కావాలనే బ్లాక్మెయిలింగ్ చేసి నాతో పాటు అవినీతి విషయం లో ముందుకు వెళ్లకుండా చేశారని అటువంటి విషయాలు తప్పని ఈ సందర్భంగా అన్నారు.అవినీతిపరులు ఇంట్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి అర్హత లేకపోయినా వారిని శాంక్షన్ లిస్ట్ లో పెట్టించాలని ప్రయత్నం చేశారని వాళ్ళు అనర్హులని వాళ్ళ కచ్చితంగా ప్యాకేజీ లిస్టో ఉంటే వాళ్ల పేరు తొలగించే కార్యక్రమం చేపడతామని అన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతానికి ఏర్పాట్లు

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్



**రాజమహేంద్రవరం :** దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిల రెడ్డిని చేయడమే కాంగ్రెస్ పార్టీ శ్రేణుల లక్ష్యమని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడా వెంకట్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం టి నగర్ లోని రాజమండ్రి అర్బన్ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కొవ్వూరి శ్రీనివాసరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి అర్బన్ విస్తృతస్థాయి సమీక్ష సమావేశం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గోపాలపురం నియోజకవర్గం, కొవ్వూరు నియోజవర్గం, రాజమండ్రి అర్బన్ నియోజకవర్గాల పరిధిలో పర్యటించినట్లు చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.వచ్చే రాజమండ్రి కార్పొరేషన్ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ పోటీ చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర మార్చి నెలలో తూర్పుగోదావరి జిల్లాలో ఉంటుందని తెలిపారు ఈ యాత్రను విజయవంతం చేసేందుకు, జన సమీకరణ చేసి విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా తూర్పుగోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాలో పిసిసి అధ్యక్షురాలు పర్యటన ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యకర్తలు అందరూ జన సమీకరణ చేసి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం అర్బన్ బాధ్యుడిగా కొవ్వూరు శ్రీనివాస్ రావు ను నియమించినట్లు తెలిపారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్నాల శ్రీనివాస్ ను నియమించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నప్పటికీ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిలారెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నామని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం అర్బన్ బాధ్యుడు కొవ్వూరు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లా స్థాయి రాజమండ్రి అర్బన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాడ వెంకట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్ ఎస్ యు ఐ లో అనేక పదవులు అలంకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు ఆయన అనుభవాన్ని ఉపయోగించుకొని జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వివరించారు.





## హెచ్ఎం సత్యనారాయణకు ఘన సన్మానం




**సీతానగరం :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొబ్బిలంక హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణను ఆ పాఠశాల ఉపాధ్యాయులు నేడు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అందరి సమిష్టి ఫలితంగా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అందుకు ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అన్ని విషయాలలో ముందుండి మంచి ఫలితాలు సాధిస్తుందని తెలియజేసారు..ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ ఉల్లి రామకృష్ణ, వి.మేరీ మాత, సి ఎస్ ఆర్ మూర్తి, శ్రీనివాసరావు, సుబ్బలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొరబాబు తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత

**మామిడికుదురు :** దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ తెలిపారు. కొమరాడ, ఈదరాడ జంక్షన్ వద్ద నుంచి 5.20 కిలోమీటర్ల మేర 90 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు సమకూర్చే దిశగా కార్యాచరణ చేపట్టామన్నారు.ఈ సమావేశంలో ఈదరాడ సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి,ఈదరాడ సొసైటీ చైర్మన్ బొలిశెట్టి జగదీష్ మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.

## బాల బాలాజీ దేవస్థానం అన్నదాన ట్రస్ట్‌కు విరాళం



**మామిడికుదురు :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన కొండ నాగనరసింహారావు మోహిని దంపతులు, వారి కుటుంబ సభ్యులు శుక్రవారం రూ.20,232/- విరాళముగా సమర్పించారని సహాయ కమిషనర్ రాంబాబు రెడ్డి తెలిపారు వీరికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ(చక్రి) స్వామివారి చిత్రపటం. ప్రసాదం అందించారు.



## ఘనంగా రావులమ్మ ఏకాహ మహోత్సవం

**అంబాజీపేట :** కె.పెదపూడి గ్రామ దేవత శ్రీ రాజరాజేశ్వరి రావులమ్మ తల్లి అమ్మవారి 23వ ఏకాహ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగిందని ఆలయ కమిటీ తెలిపింది. మహా కుంభం (నైవేద్యం) మరియు భారీ అన్న సమారాధన నిర్వహించారు. గ్రామ ఆడపడుచులచే దీపోత్సవ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.ప్రముఖ గాయకులు కృష్ణ స్వామి(తాటిపాక),విజయ దుర్గా భజన సమాజం(గూడపల్లి) గుబ్బల ప్రసాద్ భజన సమాజం (మామిడికుదురు) వారిచే భక్తి కీర్తనల ఆలాపనాలతో అత్యంత వైభవంగా జరిగింది.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

# 63వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..




గాజువాక, విలేకరి

జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలో సుమారు 16 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా శనివారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు జెర్రిపోతుల నరసింగరావు, గుడేల క్రిష్ణ, వర్క్ ఇనిస్పెక్టర్ రామరాజు, తెదేపా సీనియర్ నాయకులు బాబులు, ధర్మ, యాదవ్ రావు, నరీన్, జనసేన నాయకులు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# స్కీమ్ ఇళ్ళ లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గణబాబు..



గోపాలపట్నం, విలేకరి

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 52, 56, 57వ వార్డులలో సొంత స్థలం ఉండి కొత్తగా గృహ నిర్మాణం చేసుకునేందుకు ఆర్థిక చేయూత నిమిత్తం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్న వారిలో అర్హులైన వారికి శనివారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబు గోపాలపట్నంలో గల తమ క్యాంపు కార్యాలయంలో అనుమతి పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్ బాబు, 56వ వార్డు తెదేపా అధ్యక్షులు లక్ష్మీపతి, హౌసింగ్ ఎఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి ప్రజల ప్రయాణ కష్టాలను తీర్చాలి..

▸▸ మరడాన జగ్గునాయుడు




గాజువాక, విలేకరి

ప్రజల రవాణాకు తగ్గా ఆర్టీసీ బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వెంటనే ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి మరడాన జగ్గునాయుడు డిమాండ్ చేసారు. శనివారం గాజువాక ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం అభినందనీయమన్నారు. అలాగే ప్రయాణికులకు తగ్గట్టుగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయలేకపోవడం వలన మహిళలు, పిల్లలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, వికలాంగులు తీవ్ర కష్టాలు పడుతున్నారన్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే పడరాని పాట్లు పడుతున్నారని ఫుట్ పాత్ ప్రయాణం ప్రమాదమని తెలిసినా వేరే గత్యంతరం లేక ప్రాణాలకు తెగించి బస్సు ప్రయాణం చేయవలసిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ జనాభా 30 లక్షలు ఉంటే దానికి తగ్గట్టుగా 2500 బస్సులు ఉండాలని కాని విశాఖ జిల్లా వ్యాప్తంగా కేవలం 740 బస్సులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నడుపుతుందని జనాభా ప్రాతిపదికన ఇంకా 1760 ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రజలకు బస్సు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్సులు చాలక ప్రజలు అష్ట కష్టాలు పడుతుంటే పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు, విశాఖ ఎంపీ భరత్ గీతం కాలేజీకి 27 బస్సులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్సులను కొనుగోలు చేసి ప్రజలు పడుతున్న బస్సు ప్రయాణ కష్టాలను తొలగించాలని అలా చేయలేని యెడల శాంతియుత ఉద్యమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గాజువాక, మల్కాపురం జోన్ల కార్యదర్శులు ఎం రాంబాబు, పి పైడిరాజు మల్కాపురం జోన్ నాయకులు ఆర్ లక్ష్మణమూర్తి, కె పెంటారావు, ఎన్ శ్రీనివాసరావు, పీవీ భాస్కరావు, భూడి శ్రీను, నరేష్, వాసు, రాజేష్ నీలయ్య, గాజువాక జోన్ నాయకులు కిరీటం, సంతోషం, అంగ లోకేష్, గొలగాని అప్పారావు, జి రాము, వరి వెంకట్రావు, దాసరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు జంగిల్ రాజ్ అవార్డు ఇవ్వాలి: మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆటవిక రాజ్యం ఎలా ఉంటుందో చూపించిన జగన్‌కు జంగిల్ రాజ్ అవార్డు ఇవ్వాలని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. ఆటవిక రాజ్యంతో పార్టీ కార్యాలయాలు, దేవాలయాల మీద జగన్ దాడులు చేయించారని మండిపడ్డారు. మంత్రి విజయవాడలో మీడియాతో మాట్లాడారు. "బూతులు తిట్టి రెచ్చగొట్టి తన్నులు తిన్న వారి పరామర్శకు వెళ్తూ విద్వేషాల వెనుక తానే ఉన్నానని జగన్ చాటుకుంటున్నారు. తెనాలిలో బ్లేడ్ బ్యాచ్ పరామర్శకు వెళ్లి తాను అలాంటి వారినే ప్రోత్సహిస్తాననే సందేశమిచ్చారు. ఇలాంటి చర్యల వల్లే 151 నుంచి 11కి ఆ పార్టీ పడిపోయింది. ఇకనైనా వైకాపా బుద్ధి తెచ్చుకోకుంటే అథఃపాతాళానికి పడిపోవడం ఖాయం" అని మంత్రి అన్నారు. జగన్ పర్యటనలకు పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదని హోంమంత్రి అనిత అన్నారు. ఇంటిమేషన్‌ను పర్మిషన్‌గా చిత్రీకరించుకుంటున్నారని పేర్కొన్నారు. "కల్తీ లడ్డూ అంశాన్ని మళ్లించేందుకు జగన్ పరామర్శలు చేస్తున్నారు. జగన్ పర్యటనలను ఎక్కడా అడ్డుకోవడం లేదు. రప్పా రప్పా అంటూ మాట్లాడితే చట్ట ప్రకారం వెళ్లకుండా.. చూస్తూ ఊరుకోవాలా? జగన్ ప్రదర్శనల వల్ల పోతున్న ప్రాణాలకు ఎవరు సమాధానం చెబుతారు..?" అని మంత్రి ప్రశ్నించారు.

# విశాఖ విద్యార్థినులకు అమెరికాలో రూ.2.74 కోట్ల విలువైన భారీ స్కాలర్‌షిప్‌లు

### యూఎస్‌లోని 'ఎంఎస్ఓఈ' యూనివర్సిటీకి అర్హత సాధించిన విద్యార్థినులు

### విశాఖలోని 'ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీ' సంస్థలో శిక్షణ

### ప్రపంచ స్థాయి విద్యా సంస్థల్లో స్థానం సంపాదించేలా కృషి : ఎమ్‌డీ జొన్నలగడ్డ

విశాఖపట్నం, విలేకరి :

అమెరికాలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, వీసా, భద్రతా పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్నత విద్యనభ్యసించేందుకు అనేక మంది తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే విశాఖపట్నానికి చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థినులు అసాధారణ విజయాన్ని సాధించి నగరానికే గర్వకారణంగా నిలిచారు. విశాఖకు చెందిన సింధు గట్టా1.4 కోట్ల విలువైన స్కాలర్షిప్ ను, నవ్య రాగ శ్రీ ములకాల 1.34 కోట్ల స్కాలర్షిప్ ను సాధించారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక మిల్వాకీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ యూనివర్సిటీ (ఎంఎస్ఓఈ)లో నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ విద్యకు వీరిద్దరూ ఎంపికయ్యారు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సులకు సంబంధించి వీరిద్దరూ రూ.2.74 కోట్ల విలువైన ఉపకార వేతనాల్ని దక్కించుకున్నారు.



ఈ విజయానికి పునాదిగా గత రెండేళ్లగా విశాఖలోని 'ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీ' సంస్థలో వీరిద్దరూ శిక్షణ పొందడమే వారికి కీలకంగా మారిందని ఆ సంస్థ ఎండీ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి తెలిపారు. సంస్థ కార్యాలయం లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఉపకార వేతనాలు పొందిన విద్యార్థినిలు వారి తల్లితండ్రులు తో కలిసి ఆయన మాట్లాడారు. శాట్, అడ్వాన్స్‌డ్ ప్లేస్‌మెంట్ (ఏపీ) పరీక్షలు, ఐఈఎల్‌టీఈఎస్, ప్రొఫైల్ బిల్డింగ్, యూనివర్సిటీ అప్లికేషన్ ప్రాసెస్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ వంటి అంశాల్లో తాము విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించామని వివేకానంద మూర్తి తెలిపారు. అకడమిక్ ప్రతిభతో పాటు విద్యార్థులు చేపట్టిన సాంకేతిక ప్రాజెక్టులు, రీసెర్చ్ వర్క్, వివిధ సామాజిక, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ ఈ భారీ స్కాలర్‌షిప్‌లు సాధించడంలో కీలక పాత్ర పోషించాయని ఆయన వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు కేవలం మార్కులనే కాకుండా విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వాన్ని, నాయకత్వ నైపుణ్యాల్ని, సృజనాత్మకతను కూడా పరిగణనలోకి తీసుకుంటాయన్నారు.

తమ సంస్థ ద్వారా ఆ ఇద్దరు విద్యార్థినులతో పాటు మరో 20 మంది ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందడం గర్వకారణమని జొన్నలగడ్డ వివేకానందమూర్తి తెలిపారు. ఇందులో హార్వర్డ్ యూనివర్సిటీ, మిచిగాన్ యూనివర్సిటీ (ఆన్ ఆర్బర్), యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ వంటి టాప్ ర్యాంక్ యూనివర్సిటీల్లో నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ విద్యకు ఎంతోమంది విద్యార్థులు ఎంపిక కాబోతున్నారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా సింధు తల్లిదండ్రులు గట్టా రవిశంకర్, జయకుమారి, నవ్య రాగశ్రీ తండ్రి ములకాల రాంబాబు పాల్గొని తమ తమ పిల్లలు సాధించిన ఈ గొప్ప విజయానికి ఆనందం వ్యక్తం చేశారు. సరైన మార్గనిర్దేశం, నాణ్యమైన శిక్షణ అందించిన ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ వంటి నగరాల నుంచి కూడా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభావంతులు ముందుకొస్తున్నారనే విషయానికి ఇది నిదర్శనమని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్లుగా ఉన్న తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయాన్ని సాధించానని సింధు అన్నారు. ఇదిలా ఉంటే భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ప్రపంచ స్థాయి విద్యా సంస్థల్లో స్థానం సంపాదించేలా తమ సంస్థ కృషి చేస్తుందని జొన్నలగడ్డ వివేకానంద మూర్తి తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌విక్టా కెరీర్ కన్సల్టెన్సీ డైరెక్టర్ కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి'


విశాఖపట్నం, విలేకరి : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' విధానాన్ని ప్రవేశపెడుతున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు.




సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ ఎస్ ఆర్ పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చున్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

# బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాలి

## శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస్లక్ (ప్రతినిధి):**

బాలల హక్కుల పై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం ఆమదాలవలస లోని ఆయన కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2026 సంవత్సరపు నూతన సంవత్సర క్యాలెండర్ ను తమ్మినేని సీతారాం చేతులు మీదుగా ఆవిష్కరించారు,

అనంతరం ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ దేశానికి కీలకమన్న విషయాలను యావత్ సమాజంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు,ప్రస్తుతం సమాజంలో ఏ కోణంలో పరిశీలించినా పిల్లల హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు,అలాగే వావి వరుసలు మర్చిపోయి స్వంత కుటుంబ సభ్యులే లైంగిక వేధింపులు,దాడులు జరుపు తుండడం సభ్యసమాజం తలదించుకునేలా చేస్తోందని అన్నారు,బాలల హక్కుల సంఘాల్లో కీలకంగా పోరాటాలు చేసేవారిని చట్ట సభల్లో నామినేటెడ్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేసేందుకు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని,అలాంటప్పుడే పిల్లలల వాణిని గట్టిగా విన్పించవచ్చని అన్నారు, పెద్దలకు ఎటువంటి హక్కులు కల్పించబడ్డాయో పిల్లలకు అవే మాదిరి సమాంతర హక్కులున్నాయన్నారు,ఇవి పూర్తిగా అమలు జరగాలంటే కేంద్ర ,రాష్ట్రాల చట్టసభల్లో పూర్తి సమయం కేటాయించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని అన్నారు,అలాగే చట్టబద్ధ కేంద్ర,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్లపై రాజకీయ నీడలు,ఒత్తిడులు లేనప్పుడే వారి సంపూర్ణ హక్కులు కాపాడవచ్చని అన్నారు,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన వార్షిక క్యాలెండర్ వినూత్నంగా ఉందని అన్నారు.

చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి మాట్లాడుతూ తమ ఫోరం పిల్లల హక్కుల పరిరక్షణ లో భాగంగా ముందస్తు అనుమతుల్లో భాగంగా ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలకు దరఖాస్తులు చేశామన్నారు,అలాగే ఫోరం సేవలను త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.

చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ పిల్లలు వారి మనసుల్లో దాగి ఉన్న అనేక సమస్యలను ఎవరికీ చెప్పుకోలేరన్నారు,అటువంటి వారిని దగ్గరయ్యేందుకు ప్రణాళికా యుత,చట్టబద్ధ అడుగులుతో ముందడుగు వేస్తామని,పిల్లలకు ఉపయుక్తంగా ఉండే ఈ వార్షిక క్యాలెండర్ ను వివిధ జిల్లాల్లో ఆవిష్కరణకు చేసి విద్యార్థులకు చేరువ చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో తొగరాం గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ తమ్మినేని వాణి సీతారాం,వైఎస్సార్ సీపీ యువ నేత తమ్మినేని చిరంజీవి నాగ్,చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం శ్రీకాకుళం ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాస్,మొదలవలస వాసుదేవ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలు పోస్టర్ విడుదల చేసిన చోడవరం ఎమ్మెల్యే రాజు



**చోడవరంక్ విలేకరి:**

చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి వారి సన్నిధిలో శుక్రవారం నాడు మహాశివరాత్రి పోస్టర్ ముఖ్య అతిథి చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు, వారి అనుచరులు విడుదల చేసారు. ఈనెల 13వ తేదీ నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 15న మహాశివరాత్రి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆలయ ప్రాంగణంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలు ఈనెల 18వ తేదీ వరకు కొనసాగుతాయి.

దేవదాయశాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలలో ప్రజలు పాల్గొని స్వామివారి దర్శించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ గూనూరు సురేష్ ఈవో ఎస్ వి వి సత్యనారాయణమూర్తి గునూరు మల్లునాయుడు గూనూరు పెదబాబు, గూనూరు మూలినాయుడు దేవరపల్లి వెంకటప్పారావు సకురు కోటేశ్వరరావు చిన్నా రవీందర్ పప్పు శ్రీను నౌడు సుధాకర్ పుల్లేటి శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో ఉపన్యసించిన మన పైడిరాజు




మండల కేంద్రమైన మాడుగుల జూనియర్ కళాశాల తెలుగు తెలుగు అధ్యాపకులు అంతర్జాతీయ సదస్సులో ఆధ్యాత్మిక గ్రంథాలపై ఉపన్యసించడం పట్ల శనివారం పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం-నెల్లూరు, భారతీయ భాషా సంస్థ-మైసూరు, మ్యారిస్ స్టెల్లా కళాశాల, విజయవాడ వారు సంయుక్తంగా ఈ నెల 5 ,6 తేదీలలో భారతీయ జ్ఞాన పరంపర తెలుగు సాహిత్యం అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు.

ఈ సదస్సులో స్థానిక డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు శ్రీమదాంధ్ర మహాభారతము - భీష్మ పర్వము - యుద్ధ తంత్రము అనే అంశంపై ప్రసంగించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ పైడిరాజును అభినందించారు.

# విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

**వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్,ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేయడంపై సమీక్ష**

**జీవీఎంసీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై చర్చించిన మంత్రి**

**వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి**

**విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై చర్చించిన మంత్రి నారాయణ**



**విశాఖపట్నం ( ప్రతినిధి):**

విశాఖపట్నం పూర్ణా మార్కెట్ సమీపంలో ఉన్న వెలంపేట మురికివాడ బాధితులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది...ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఇటీవలే ఈ మురికివాడలో పర్యటించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు... తాము ఇళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని...తమకు ఇళ్లు కట్టించాలని వారు కోరారు...దీంతో వెలంపేటలో నివసిస్తున్న 177 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మంత్రి నారాయణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు..అయితే ఇళ్ల నిర్మాణంలో ఆర్థికపరమైన అంశాల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు..అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేసారు..ఈ సమీక్షకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్,వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్,టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, ఇతర అధికారులు హాజరయ్యారు.

వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు,సూచనలు తీసుకున్నారు..పెద్ద ఎత్తున వచ్చిన సూచనలతో మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..మాస్టర్ ప్లాన్ లో మొత్తం 15 రోడ్లు నిర్మించాల్సి ఉండగా...మొదటి దశలో 7 రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...విశాఖపట్నంలో కైలాసగిరి, కంభాలకొండ, జూపార్క్ లను కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయడంపై చర్చించారు...టూరిజం శాఖ అధికారులతో కలిసి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని మంత్రి నారాయణ వీఎంఆర్డీఏ కమిషనర్ కు సూచించారు. వీఎంఆర్డీఏ పరిధిలో అక్రమ భవనాలు,లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు...అలాగే పీపీపీ విధానంలో చేపట్టే ప్రాజెక్ట్ లపైనా మంత్రి చర్చించారు. వీఎంఆర్డీఏ,జీవీఎంసీ అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

మరోవైపు విశాఖ పూర్ణామార్కెట్ సమీపంలోని వెలంపేట మురికివాడలో నివసిస్తున్న 177 మందికి ఇళ్లు నిర్మించేందుకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు...ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంత్రికి వివరించారు...విశాఖపట్నం సమగ్ర నీటి రక్షణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో మంత్రి నారాయణ అధికారులతో చర్చించారు..విశాఖపట్నం చుట్టుపక్కల పరిశ్రమలకు నీటి సరఫరాకు ఇప్పటికే డీపీఆర్ లు సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు ఆర్థికంగా కూడా బలోపేతం కావడంపై జీవీఎంసీ, వీఎంఆర్డీఏ దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు




**నర్సీపట్నం పతినిధి):**

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు అన్నారు. శనివారం నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్‌శాఖ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. త్వరలో యువత మేలుకో అనే కార్యక్రమాలు చేపట్టనుందన్నారు.

యువత మత్తు పదార్థాల వినియోగం వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. కావున యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అంతేకాకుండా దీని నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు యువత, విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ షేక్ గపూర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

## నర్సీపట్నం నియోజకవర్గ రోడ్ల అభివృద్ధి కోసం
# భారీగా నిధులు మంజూరు
### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం (ప్రతినిధి):



**నర్సీపట్నం నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి రూ.22 కోట్లు మంజూరయ్యాయని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం స్పీకర్ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 1,392 రహదారులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నాబార్డు, ఎస్ఏఎస్‌సిఐ పథకాల కింద ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో ఒకే జీవో 64 ద్వారా 29 రహదారుల కోసం రూ.22 కోట్లు కేటాయించినందుకు మంత్రి పవన్ కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలాల వారీగా మంజూరైన నిధుల వివరాలను స్పీకర్ తెలిపారు.**

మాకవరపాలెం మండలంలో 6 రహదారుల కోసం రూ.4.21 కోట్లు, గొలుగొండ మండలంలో అత్యధికంగా 12 రహదారుల కోసం రూ.6.30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే నర్సీపట్నం మండలంలో 4 రహదారులకు రూ.3.37 కోట్లు, నాతవరం మండలంలో 7 రహదారుల అభివృద్ధికి రూ.8.12 కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలో 29 రహదారులు ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకోనున్నాయని చెప్పారు. ఈ పనులకు సంబంధించి మరో 15 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని, రాబోయే వేసవి కాలం ముగిసే లోపు ఈ 29 రహదారుల పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ స్పష్టం చేశారు. రహదారి పనుల నిర్వహణలో ఎక్కడా అవకతవకలు జరగకూడదని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యమైన రహదారుల ద్వారా గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

# కొత్త ఇ.ఓ.కు సమస్యల తోరణాలు

సింహాచలం విలేకరి



**నూతనంగా బాధ్యతలు చేబట్టబోవు సింహచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి కి భక్తుల సమస్యలు స్వాగత తోరణాలుగా నిలిచాయి. ఇప్పటివరకు ప్రభుత్వం ఫుల్ టైం ఇ.ఓ గా నియమించకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయి . రాష్ట్ర ప్రభుత్వం సింహచలం దేవస్థానంకి రెవిన్యూ నుండి సింహచలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి గా జె.వెంకటరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . ఈ నేపథ్యంలోనే ఆదివారం నాడు ఉదయం ఇ.ఓ . గా బాద్యతలు చేపడుతున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.**

సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు కొండపై అంతంత మాత్రం ఉన్న వసతి గృహాలు సరిపడక భక్తులు పలు ఇబ్బందులకు గురౌతున్నారు . అదేవిధంగా భక్తులు రెండుమూడురోజులు బసచేసేందుకు వీలుగా దాతల సహకారంతో కాటేజీలు ఏర్పాటుచేయాలని భక్తులు కోరుతున్నారు . రోజు రోజుకి అప్పన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో సాధారణ రోజులలో గంటల తరబడి వాహానాలు నిలిచిపోతున్నాయి. ఇటివల ఘాట్ రోడ్డులో వాహానాల రద్ది పెరగటంతో అప్పుడే కోండపైకి జిల్లా కలెక్టర్ రావడంతో వాహానాల మద్య చిక్కుకుపోయారు . దింతో చేసేది లేక స్వామి వారి దర్శనం చేసుకోకుండా వెనుదిరిగారు . కార్ల రద్ది పెరగటంతో ఎక్కడ వాహనాల అక్కడ నిలిచిపోతున్నాయి. ఇందుకోసం పార్కింగు వ్యవస్థను మెరుగుపరిచి మల్టీప్లెక్స్ పార్కింగు కు కార్యాచరణ జరిపి వాహానాలకు అంతరాలయం కలగకుండా చూడాలని వాహనదారులు

కోరుతున్నారు.భక్తులు ఎండకు , వర్షానికి తట్టుకునే విధంగా షెడ్లు ఏర్పాట్లు చెయ్యవలసిన ఆవశ్యకత ఉంది . వీటితోపాటు మంచినీటి వసతి , మరుగు సౌకర్యాలు , భక్తులకు సరిపడా మౌలిక సదుపాయలు ఏర్పాటుచేయాలి . ప్రతిరోజు కొండపైన వైద్యాధికారి సేవలు భక్తులకు ఎంతైనా అవసరం ఉంది . దీనికోసం వైద్యధికారిని నియమించవలసివుంది . ప్రస్తుతం అందిస్తున్న పులిహార ,లడ్డు ,ప్రసాదంతో పాటు రుచికరమైన మరిన్ని ప్రసాదాలు ఉంచాలని భక్తులు కోరుతున్నారు . ప్రతినిత్యం ఆరాధన , కైంకర్య సేవలు అందిస్తున్న వైష్ణవ స్వాములకు రామానుజ కూటం ఏర్పాటు చెయ్యవలసిన అవసరం ఉంది . ఆలయం లోపల అన్ని క్యూ లైన్ తో పాటు ప్రధాన ఆలయంలోనూ శ్రీ నృశింహ నామం మైకు ద్వారా వినిపించాలని భక్తులు కోరుతున్నారు . ఉదయం తరలి వచ్చే భక్తులకు ప్రసాద పలహారం తో పాటు మజ్జిగ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని భక్తులు కోరుతున్నారు . రాబోవు వేసవి కాలం నాటికి

కాలినడక న వచ్చు భక్తులకు ఎండ వేడిమిని తట్టుకునే విధంగా తివాచీలు ఏర్పాటు చెయ్యాలని భక్తులు కోరుతున్నారు . ఈ సమస్యలను తీర్చేందుకు ప్రణాలికలు తయారు చేసే అవశ్యకత ఎంతైన ఉందని పలువురు భావిస్తున్నారు .

# చెట్టుపల్లిలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

నర్సీపట్నం (ప్రతినిధి):



**నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో శనివారం నుంచి శ్రీగౌరీపరమేశ్వరుల పండుగ మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు రామాలయం ప్రాంగణంలో గ్రామ పెద్దల సమక్షంలో కూటమి నాయకులు చేతుల మీదుగా గౌరీ పరమేశ్వర ఉత్సవ విగ్రహాలను భక్తుల దర్శనార్థం ఉంచారు. సుమారు 120 రోజులు రామాలయంలో ఉంచి ఈరోజు నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు జరిపి అమ్మవారు నిమజ్జనం చేస్తామని, మొదటిరోజు ఉత్సవంలో భాగంగా భక్తుల దర్శనార్థమై ఉత్సవ విగ్రహాలను రామాలయ ప్రాంగణంలో పెడతామని ఆదివారం అత్యంత వైభవంగా అమ్మవారి ఊరేగింపుతో పాటుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.**

ఈ పండుగకు మా గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకుంటారని, దేశ విదేశాలలో ఉన్న, ఇతర రాష్ట్రాలలో ఉన్నటువంటి ఉద్యోగ, వ్యాపార ఉపాధి నిమిత్తమై వేరే వేరే ప్రాంతాల్లో ఉన్న వారు కూడా తప్పనిసరిగా వచ్చి మూడు రోజులు పండుగ జరుపుకొని తిరుగు ప్రయాణం చేస్తారని ప్రజలందరి సహకారంతో గౌరీ పరమేశ్వరుల పండుగ జరుపుతామని ఈ పండుగను గ్రామంలో ఉన్నటువంటి అన్ని శాఖల ఉద్యోగస్తులు సమన్వయంతో సహకరిస్తారన్నారు. ముఖ్యంగా నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు సారధ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని, ప్రశాంతంగా పండుగను జరుపుకునేందుకు పోలీస్ శాఖ వారు సమన్వయంతో ఉత్సవ కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు. సోమవారం గ్రామంలో ఉన్నటువంటి మహిళలందరూ కూడా పిండి వంటలతో అమ్మవారికి సారె సమర్పిస్తారని మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా జరుపుతామని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, వైస్ ఎంపీపీ రత్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, ఎర్రంశెట్టి పాపారావు, అప్పికొండ రాజు, కలిమి సత్తిబాబు, గజాల నానాజీ, పచ్చికారి ఈశ్వరరావు, మట్టా సతీష్, నాగులాపల్లి గోవింద్, వసంత నాగేశ్వరరావు, కరణం రాంబాబు, వల్లూరి నాగేశ్వరరావు, మోపాడ చిరంజీవి, మోపాడ అప్పారావు, అధికారి అప్పారావు, బంటు శ్రీను, తోకల సత్తిబాబు, దాడి అప్పలనాయుడు, పసుపులేటి అప్పలనాయుడు, పసుపులేటి రాజు, వడ్డీ శ్రీను, కంరెడ్డి రాజు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్‌లో వార్షిక క్రీడోత్సవ కార్యక్రమం




నర్సీపట్నం (ప్రతినిధి):


**నర్సీపట్నం భాష్యం పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్, అథ్లెట్ పివిఎం.నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు.**

ఈ సందర్భంగా విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, వివిధ రకాల విన్యాసాలు, స్పోర్ట్స్ ఫైనల్ ఈవెంట్స్, పిరమిడ్ ప్రదర్శనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా వివిధ హౌస్‌లకు చెందిన పెట్రోల్ లీడర్స్ మార్చ్ ఫాస్ట్ చేస్తూ ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ముఖ్య అతిథి పివిఎం.నాగజ్యోతి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం, క్యారెక్టర్ నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించగలరని క్రీడల ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు. తదనంతరం వివిధ క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ముగింపులో భాష్యం పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడోత్సవాన్ని విజయవంతం చేశారు.



# శాటిలైట్లను మసిచేసే.. చైనా 'మైక్రోవేవ్ వెపన్'..!

**బీజింగ్: శత్రువు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేలా ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఆయుధాలు పుట్టుకొస్తున్నాయి. తాజాగా అదే బాటలో చైనా శక్తిమంతమైన ఆయుధాన్ని అభివృద్ధి చేసింది. భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈ మేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పేర్కొంది.**



క్షిపణులు, తుపాకులను మించిన అధునాతన ఆయుధాలపై దృష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి. ఈ కాన్సెప్ట్‌తో చైనాలోని నార్త్‌వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం ఖా+1000జ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి. నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో.. కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.

ఇదిలా ఉంటే.. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్లపై చైనాలో ఎప్పటినుంచో ఆందోళనవ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాంతో స్టార్‌లింక్ కిల్లర్‌ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఆయుధం గురించి కథనం రావడం గమనార్హం. భూదిగువ కక్ష్యలో ఉండే ఉపగ్రహాలకు ఈ మైక్రోవేవ్ వెపన్ అంతరాయం కలిగించగలదు.. ధ్వంసం కూడా చేయగలదని మీడియా కథనం పేర్కొంది. ట్రక్కులు, నౌకలు, అంతరిక్షం నుంచి కూడా ఈ వ్యవస్థను మోహరించవచ్చని తెలుస్తోంది. ఖా+1000జ కన్నా ముందు చైనా వద్ద హరికేన్ సిరీస్ హై పవర్ మైక్రోవేవ్ (హూవీ) ఆయుధాలున్నాయి. స్వల్పశ్రేణి గగనతల రక్షణ కోసం వాటిని రూపొందించారు. అవి రెండు నుంచి మూడు కిలోమీటర్ల పరిమిత దూరంలో డ్రోన్లను లక్ష్యంగా చేసుకోగలవు. ఈ క్రమంలో దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఎదుర్కోగల వ్యవస్థను చైనా రూపొందించినట్లు పరిశోధకులు వెల్లడించారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని



తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.

# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?



మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్పరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్సిఫై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు – అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## నీళ్లను రోజూ అసలు ఎంత మోతాదులో తాగాలి..? నీళ్లను సరిగ్గా తాగితే కలిగే లాభాలు ఏమిటి..?



ఆరోగ్యంగా ఉండాలంటే వేళకు తగిన పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. దీంతోపాటు రాత్రి పూట తగినన్ని గంటల పాటు నిద్రించాల్సి కూడా ఉంటుంది. అయితే ఇవన్నీ కాకుండా రోజూ తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాలి. అప్పుడే జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే రోజుకు అసలు ఎన్ని నీళ్లను తాగాలి..? అనే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే ఇందుకు వైద్యులు సరైన సమాధానం చెబుతున్నారు. వారు ఏమంటున్నారంటే.. ఎవరైనా సరే తమ శరీర బరువును బట్టి రోజుకు నిర్దిష్టమైన మోతాదులో నీళ్లను తాగాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కవ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.

నినాదం


నిఖార్సైన జర్నలిజం

# హిస్టరీలోనే బిగ్గెస్ట్ స్కోరుకు వాంఖడే సిద్ధం..

## ఈ పిచ్ పై టీమిండియా విశ్వరూపం చూపించబోతుందా ?

**టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. నేడు ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్ వర్సెస్ అమెరికా మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఈ టోర్నీలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉంది.**





టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. నేడు ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్ వర్సెస్ అమెరికా మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఈ టోర్నీలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉంది. వాంఖడే స్టేడియం అంటేనే పరుగుల ప్రవాహం. మరి ఈ రోజు పిచ్ ఎవరికి అనుకూలిస్తుంది? బౌలర్లు వికెట్లు తీస్తారా లేక బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపిస్తారా? అనే పూర్తి వివరాలు ఈ కథనంలో చూద్దాం.

ముంబైలోని వాంఖడే స్టేడియం పిచ్ సహజంగానే ఎర్రమట్టితో తయారవుతుంది. ఇక్కడ బౌలర్లకు మంచి అదనపు బౌన్స్ లభించినప్పటికీ, పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడి అవుట్‌ఫీల్డ్ చాలా వేగంగా ఉండటం వల్ల బ్యాటర్లు కొట్టిన చిన్న షాట్లు కూడా బౌండరీకి వెళ్తాయి. మ్యాచ్ జరిగే కొద్దీ పిచ్ మరింత మెరుగుపడుతుంది కాబట్టి, టాస్ గెలిచిన జట్టు కచ్చితంగా ఫీల్డింగ్ ఎంచుకుని, ఛేజింగ్ చేయడానికే ఇష్టపడుతుంది. ఒకవేళ భారత్ మొదట బ్యాటింగ్ చేస్తే, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి విధ్వంసకర ఆటగాళ్ల ఫామ్‌ను బట్టి టీ20ల్లో 300 పరుగుల మార్కును తాకినా ఆశ్చర్యం లేదు.

వాంఖడేలో టీమిండియాకు తిరుగులేని రికార్డు ఉంది. ఇక్కడ జరిగిన 6 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో భారత్ 4 గెలిచింది. గతేడాది ఇంగ్లాండ్‌పై భారత్ చేసిన 247 పరుగులే ఇక్కడ అత్యధిక స్కోరు. ఈ గ్రౌండ్‌లో విరాట్ కోహ్లికి అత్యధిక పరుగులు ఉన్నప్పటికీ, యువ సంచలనం అభిషేక్ శర్మకు ఇక్కడ ఆడిన ఏకైక మ్యాచ్‌లో 135 పరుగులు చేసిన ఘనత ఉంది. నేడు జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగే అవకాశం ఉంది. సిరాజ్ తన స్వింగ్‌తో పవర్‌ప్లేలో అమెరికా టాప్ ఆర్డర్‌ను దెబ్బతీయాలని చూస్తున్నాడు.

సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమిండియా ఈసారి రెండు అరుదైన రికార్డులపై కన్నేసింది. ఇప్పటివరకు టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఆతిథ్య దేశం ఎప్పుడూ కప్పు గెలవలేదు. అలాగే వరుసగా రెండుసార్లు ఏ జట్టూ ఛాంపియన్‌గా నిలవలేదు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న భారత్ ఈసారి ఈ రెండు రికార్డులను తిరగరాయాలని పట్టుదలతో ఉంది. అమెరికా లాంటి పసికూనపై భారీ తేడాతో గెలిచి, రన్ రేట్‌ను పెంచుకోవడమే భారత్ తక్షణ కర్తవ్యం.

# టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ బోణీ..

## నెదర్లాండ్స్‌పై ఘనవిజయం

**టీ20 వరల్డ్ కప్ 2026 గ్రాండ్ ఓపెనింగ్‌లో పాకిస్తాన్ జట్టు బోణీ కొట్టింది. కొలంబో వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో పాకిస్తాన్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఒకానొక దశలో నెదర్లాండ్స్ బౌలర్లు మ్యాచ్‌ను తమవైపు తిప్పుకున్నా, పాక్ బ్యాటర్లు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాన్ని ఛేదించారు.**




కొలంబోలో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 తొలి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై పాకిస్తాన్ అద్భుత విజయం సాధించింది. ఆఖరి ఓవర్ వరకు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో పాక్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఒకానొక దశలో నెదర్లాండ్స్ విజయం ఖాయమని భావించినా, పాక్ ఆల్ రౌండర్ ఫహీమ్ అష్రఫ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో సీన్ మొత్తం రివర్స్ చేశాడు. 19వ ఓవర్‌లో ఏకంగా 24 పరుగులు పిండుకుని పాకిస్తాన్‌ను గెలుపు ముంగిట నిలబెట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ మైఖేల్ లెవిట్ (24), కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37) రాణించడంతో నెదర్లాండ్స్ ఒక దశలో పటిష్టంగా కనిపించింది. అయితే పాక్ బౌలర్ సల్మాన్ మీర్జా (3/24) అద్భుతమైన స్పెల్‌తో నెదర్లాండ్స్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. అబ్రార్ అహ్మద్, సామ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్ తలో రెండు వికెట్లు తీసి నెదర్లాండ్స్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. చివరి 20 పరుగుల వ్యవధిలోనే డచ్ టీమ్ 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం. 148 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ మొదట్లో తడబడింది. బాబర్ ఆజం (15), సామ్ అయూబ్ (24) త్వరగానే పెవిలియన్ చేరారు. సాహిబ్జాదా ఫర్హాన్ (47) పోరాడినా, మధ్యలో వరుసగా వికెట్లు పడటంతో పాక్ 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. చివరి 12 బంతుల్లో 29 పరుగులు చేయాల్సిన స్థితిలో ఫహీమ్ అష్రఫ్ (11 బంతుల్లో 29) చెలరేగిపోయాడు. లోగాన్ వాన్ బీక్ వేసిన 19వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 24 పరుగులు బాది మ్యాచ్‌ను పాక్ వైపు తిప్పేశాడు. ఆఖరి ఓవర్‌లో పాక్ 19.3 ఓవర్లకే లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధించింది.

# ఇషాన్ కిషన్ వర్సెస్ సంజు శాంసన్..

## టీమిండియా ఓపెనర్ ఎవరో తేలిపోయింది

**టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా.. తన తొలి మ్యాచ్‌లో అమెరికాను ఢీకొట్టేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న భారత జట్టులో ఇప్పుడు అందరినీ తొలిచేస్తున్న ప్రశ్న ఒక్కటే..**








టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలైపోయింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా.. తన తొలి మ్యాచ్‌లో అమెరికాను ఢీకొట్టేందుకు సర్వం సిద్ధం చేసుకుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న భారత జట్టులో ఇప్పుడు అందరినీ తొలిచేస్తున్న ప్రశ్న ఒక్కటే.. "ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మకు తోడుగా వచ్చేది ఎవరు? ఇషాన్ కిషనా లేక సంజు శాంసనా?" అని. తాజా సమాచారం ప్రకారం.. టీమ్ మేనేజ్మెంట్ ఒక కీలక నిర్ణయానికి వచ్చింది. సంజు శాంసన్‌ను పక్కన పెట్టి, విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్‌కే ఓపెనింగ్ బాధ్యతలు అప్పగించాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది.

ఈ వరల్డ్ కప్ కోసం టీమిండియా ముగ్గురు ఓపెనర్లను ఎంపిక చేసింది. అందులో అభిషేక్ శర్మ స్థానం సుస్థిరం కాగా, రెండో ఓపెనర్ స్థానం కోసం సంజు శాంసన్, ఇషాన్ కిషన్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. నిజానికి కొద్ది రోజుల క్రితం వరకు సంజు శాంసనే ఓపెనర్‌గా వస్తాడని అందరూ భావించారు. కానీ, న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సంజు ఘోరంగా విఫలమవడం అతనికి మైనస్‌గా మారింది. అదే సమయంలో దాదాపు రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్, కివీస్‌పై 103, 76 వంటి పరుగులతో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడి తన సత్తా చాటుకున్నాడు. దీంతో మేనేజ్మెంట్ ఇషాన్‌కే ఓటు వేసింది.

సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లోనే టీమిండియా తన ఉద్దేశ్యాన్ని స్పష్టం చేసింది. ఆ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ కేవలం 20 బంతుల్లోనే 53 పరుగులు పిండుకుని తన ఫామ్ ఎంత పీక్స్‌లో ఉందో చూపించాడు. మరోవైపు, అదే మ్యాచ్‌లో సంజు శాంసన్‌కు అసలు బ్యాటింగ్ చేసే అవకాశమే రాలేదు. ఇక అమెరికాతో మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే, అక్కడ బౌలర్లు కూడా నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుంటే, సంజు శాంసన్ మాత్రం ఒక్కసారి కూడా బ్యాట్ పట్టకపోవడం గమనార్హం. ఇవన్నీ చూస్తుంటే సంజు శాంసన్ తొలి మ్యాచ్‌లో బెంచ్‌కే పరిమితం కాబోతున్నాడని స్పష్టమవుతోంది.

ఈ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు ఓపెనింగ్‌లో అమెరికా బౌలర్లను చెడుగుడు ఆడుకుంటారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత్ తన డిఫెండింగ్ ఛాంపియన్ హోదాను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉంది. గ్రూప్ స్టేజ్‌లో యూఎస్ఏ జట్టు భారత్‌కు ఎంతవరకు పోటీ ఇస్తుందో చూడాలి. అయితే ఓపెనింగ్‌లో కిషన్, అభిషేక్ లాంటి లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉండటం జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# తొలి బంతికే బౌండరీ..




**పాకిస్తాన్ క్రికెట్ జట్టు గత 16 సంవత్సరాలుగా టీ20 ప్రపంచ కప్ టైటిల్ కోసం ఎదురుచూస్తోంది. 2009లో ఒకే ఒక్కసారి ట్రోఫీని గెలుచుకున్న పాకిస్తాన్ మరోసారి 2026 టీ20 ప్రపంచ కప్‌లోకి భారీ ఆశలతో అడుగుపెట్టింది. అయితే, పాకిస్తాన్ బౌలింగ్‌కు అతిపెద్ద ఆయుధమైన షాహీన్ షా అఫ్రిది.. తొలి మ్యాచ్ లోనే తీవ్రంగా నిరాశ పరిచాడు. నెదర్లాండ్స్ వంటి చిన్న జట్టు బ్యాటర్స్ ఈ పాకిస్తానీ స్టార్ పేసర్‌కు బడిత పూజ చేశారు. ముఖ్యంగా, డచ్ ఓపెనర్ మైఖేల్ లెవిట్ టోర్నమెంట్‌లో మొదటి బంతినే సిక్స్ కొట్టి షాకిచ్చాడు.**

### మొదటి బంతి నుంచే షాహీన్ కు ఘోర అవమానం..

కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరిగిన టీ20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఎప్పటిలాగే, ఎడమచేతి వాటం పేసర్ షాహీన్ అఫ్రిది మొదటి లేదా రెండవ ఓవర్‌లో బ్రేక్‌త్రూ అందిస్తాడని పాకిస్తాన్ ఆశించింది. కానీ, షాహీన్ వికెట్ తీయడం గురించి కాకుండా.. ఒక్క పరుగు కూడా ఆదా చేయడంలో విఫలమయ్యాడు. అతను తన మొదటి రెండు ఓవర్లలో 20 కంటే ఎక్కువ పరుగులు సమర్పించుకున్నాడు.

ప్రపంచ కప్‌లో తొలి బంతికే నెదర్లాండ్స్ ఓపెనర్ మాక్స్ ఓడౌడ్ మైఖేల్ లెవిట్ సిక్స్ కొట్టాడు. షాహీన్ మొదటి ఓవర్‌లో మరో ఫోర్ ఇచ్చి తొమ్మిది పరుగులు సమర్పించుకున్నాడు. సల్మాన్ మీర్జా మంచి ఓవర్ వేశాడు. అయితే, షాహీన్ మూడో ఓవర్ వేసిన సమయంలోనూ అదే పరిస్థితి ఎదురైంది. లెవిట్ మరోసారి అతనిని లక్ష్యంగా చేసుకున్నాడు. డచ్ ఓపెనర్ ఆ ఓవర్‌లోని మొదటి బంతికి ఫోర్ కొట్టగా, రెండవ బంతికి రెండు పరుగులు తీశాడు.

### బంతిని మార్చేసిన అంపైర్లు..

ఆ తర్వాత మూడో బంతికే షాహీన్ కు భారీ షాక్ తగిలింది. బౌన్సర్ తో లెవిట్ ని భయపెట్టడానికి ప్రయత్నించాడు. కానీ, ఘోరంగా విఫలమయ్యాడు. కుడిచేతి వాటం బ్యాటర్ లెవిట్ ఫవర్ ఫుల్ పుల్ షాట్ కొట్టాడు. బంతి స్టేడియం నుంచి బయటకు వెళ్ళింది. ఈ అద్భుతమైన సిక్స్ పాకిస్తాన్ ను ఆశ్చర్యపరిచింది. బంతి తిరిగి మైదానంలోకి వచ్చినప్పుడు, అది దాని ఆకారాన్ని కోల్పోయింది. దీంతో అంపైర్లు మూడవ ఓవర్ లోనే మార్చారు.

### షాహీన్ 4 ఓవర్లు కూడా పూర్తి చేయలే..

మొత్తం మీద, ఇది షాహీన్‌కు మంచి మ్యాచ్ కాదని తేలింది. అతను తన మొదటి తొమ్మిది బంతుల్లో 21 పరుగులు ఇచ్చాడు. దీంతో తన నాలుగు ఓవర్లు పూర్తి చేయలేకపోయాడు. అతనికి మూడు ఓవర్లు మాత్రమే ఇచ్చాడు కెప్టెన్. నెదర్లాండ్స్ టెయిల్-ఎండర్లు బ్యాటింగ్ చేస్తున్న 19వ ఓవర్‌లో అతను బౌలింగ్ చేయడానికి తిరిగి వచ్చాడు. ఇక్కడ అతను ఒక వికెట్ తీసుకున్నాడు. కానీ మొత్తం మీద, అతను సాధారణ ప్రదర్శనతో మ్యాచ్‌ను ముగించాడు. అంటే, మూడు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసుకున్నాడు.

# పాకిస్తాన్ ఫ్యూచర్ స్టార్ అంటూ పొగడ్తలు..

## చెత్త ఫీల్డింగ్‌తో నవ్వులపాలైన యంగ్ ప్లేయర్





**ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా తొలి మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నెదర్లాండ్స్‌తో తలపడింది. అయితే ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ వారసత్వానికి బ్రాండ్ అంబాసిర్‌లా అభిమానులు భావిస్తోన్న ఓ ప్లేయర్ చెత్త ఫీల్డింగ్‌తో నవ్వుల పాలయ్యాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 సందడి మొదలైంది. ఈ క్రమంలో తొలి మ్యాచ్ లో పాకిస్తాన్ టీం నెదర్లాండ్స్ తో తలపడింది. కొలంబోలోని సింహలీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో పాకిస్తాన్ ఫీల్డింగ్ ఏమాత్రం మారలేదని చూపిస్తోంది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది.తొలి ఓవర్ నుంచే పాక్ జట్టు తేలిపోయినట్లు కనిపించింది. అటు బౌలింగ్, ఇటు ఫీల్డింగ్ చాలా పేలవంగా కనిపించింది. ఈ క్రమంలో యువ ఫాస్ట్ బౌలర్ సల్మాన్ మీర్జా చేసిన ఓ ఫీల్డింగ్ తప్పిదం అందరి దృష్టిని ఆకర్షించింది.**

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్ 8వ ఓవర్లో షాదాబ్ ఖాన్ స్కాట్ ఎడ్వర్డ్స్ కు బౌలింగ్ వేస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. డచ్ కెప్టెన్ షార్ట్ థర్డ్ మ్యాన్ వైపు బంతిని పంపాడు. అయితే, బంతిని పట్టుకోవడానికి ప్రయత్నించిన మీర్జా.. దానిని తప్పుగా అంచనా వేసి, కంగుతిన్నాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. బంతి మాత్రం ఈ యంగ్ పాక్ ఫీల్డర్ చేతికి చిక్కుండా బౌండరీకి దూసుకెళ్లింది. దీంతో నెదర్లాండ్స్‌కు ఊహించని విధంగా నాలుగు పరుగులు వచ్చాయి. మీర్జా మిస్‌ఫీల్డ్ కారణంగా ఒక సింగిల్ గా మారాల్సిన బంతి బౌండరీగా మారింది. బంతిని ఛేజ్ చేసినప్పటికీ, దానిని ఆపడానికి అతనికి అవకాశం లేకపోయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787